Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


# ఈ తరంలో యేసు సాక్షులు

వివిధ వ్యక్తుల జీవితాలలోని ఆధ్యాత్మిక అనుభవాలు, దర్శనలు, స్వస్థత, అద్భుతాల సాక్ష్యాలు, మా పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ కాపీ తెప్పించుకోండి. చదవండి. మీ విశ్వాసాన్ని అభివృద్ధి పరుచుకోండి. ప్రభువును మహిమ పరచండి.




పేజీలు 247, వెల. 25/-
పేజీలు 133, వెల. 15/-

**శ్రీమతి గ్రేస్ విజయ గారి రచనలు, సేకరణలు - మీ ఆత్మలకు ఆశీర్వాదాలు కలిగించే ప్రచురణలు**

ప్రతి ఒక్క విశ్వాసి కొన్ని కాపీలు తెప్పించుకుని యేసు ప్రభువును ఎరుగని మీ స్నేహితులకు, బంధువులకు కానుకగా ఇవ్వండి.

**స్పందన : పోస్టు బాక్స్ 415, దుర్గా గ్రహారం, విజయవాడ - 520 002.**

(అన్నీ ప్రముఖ క్రిస్టియన్ బుక్ షాపులలో లభ్యమవుతాయి)


విడి ప్రతి వెల 10/-
మార్చి 2007

# స్పందన

## ఆధ్యాత్మిక మాసపత్రిక



మీరు ఆకాశపక్షులకంటె బహు శ్రేష్ఠులు కారా? మత్తయి 6.26

మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును.

యాకోబు. 1:5

1976 - 2007 31 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

మార్చి 2007 | సంపుటి 31 | సంచిక 3



| | |
|---|---|
| వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు | ఆచార్య ఆరార్కే మూర్తి |
| ప్రచురణకర్త, సంపాదకులు | డా॥ దేవసహాయం దండల |
| గౌరవ సంపాదకులు | డా॥ జ్ఞాన భాస్కర్ |
| సంపాదక వర్గం | బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం |
| సహాయ సంపాదకులు | బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం |


## ఈ సంచికలో...


ఆదర్శ మహిళలు
హన్నా ప్రార్థన
మధ్యవర్తి (బాల స్పందన)
సభల నివేదిక
సెంటర్ స్ప్రెడ్‌లో సభల దృశ్యాలు
బోయజు
ప్రార్థన వేదిక
ప్రవర్తన (మహిళా స్పందన)
బైబిలు సిద్ధాంత సత్యాలు
దేవుని మందసము


## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **SPANDANA** పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.


Founder & Chief Founder
**ACHARYA RRK MURTHY**
Printed, Published and owned by
**DEVASAHAYAM DANDALA**
Printed at
**SRI ARUNODAYA OFFSET PRINTERS**
For Spandana Graphics & Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.



**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి,
దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002
ఫోన్స్ : 0866 - 253 9547, 253 9549
E-mail: read_spandana@yahoo.com

## స్పందన - ప్రతి స్పందన



**మేలు చేస్తున్న పరిచర్యలు:**

మీరు పంపిన స్పందన పత్రిక అందినది. ప్రభువు నామమున అనేకమంది పేదలకు అన్నదానము, వితంతువులకు వస్త్రదానముచేయుట మాకెంతో సంతోషాన్ని కలిగించింది. దేవునికి మహిమ కలుగును గాక! స్పందనపరిచర్యలద్వారా ఇంకా అనేక మంది మేలుపొందాలని ప్రార్థిస్తున్నాము.

**– బ్రదర్ .కె. యేసురత్నం, ద్వారపూడి**

**దేవుడిచ్చిన వరము :**

స్పందన పత్రికలో ఆచార్య ఆరార్కే, డా॥ దేవ గార్ల సందేశాలు చాలా బాగున్నాయి. రేడియో జాన్‌గారు ప్రభువు మహిమలోనికి పిలువబడిన సంగతి స్పందనలో చదివాము. దైవజనులు జి.జాన్ గారి జీవితంలో మాకు తెలియని అనేక విషయాలను దేవరాజు గారు వ్రాశారు . ఈ పత్రిక తెలుగు ప్రజలకు దేవుడిచ్చిన వరం. పత్రికా పరిచర్యలు ఇంకా అభివృద్ధి చెందాలని మా ప్రార్థన.

**–బ్రదర్. జి. వరప్రసాద్, విజయవాడ.**

**ఆసక్తికరం :**

స్పందన పత్రిక ఆధ్యాత్మిక జీవితానికి ఎంతగానో మేలు చేస్తుంది. అందులో వ్రాసే ప్రతి అంశము ఎంతో మా ఆధ్యాత్మిక ఎదుగుదలకు తోడ్పాటుగా నున్నది. గళ్ళ నుడి కట్టు పూర్తిచేయుట కోసం ప్రతిరోజూ ఆసక్తిగా బైబిలు చదువుచున్నాను.

**– ఎస్. దేవమణి, ఎమ్మిగనూరు.**

**సందేశాత్మకం :**

స్పందన మాస పత్రిక మా ఆధ్యాత్మిక అభివృద్ధికి బహుగా తోడ్పడుచున్నది. గతనెల బాలల కథ సందేశాత్మకంగా వుంది. టీ.వీలో గంటల తరబడి లోకపు విపరీత పోకడలను చెత్తను చూస్తున్న అందరికీ ఇది ఎంతో అవసరమైన సందేశం! ఈ నెల బాలల కథలో దేవుడిచ్చే క్షమాపణను చక్కగా వివరించారు. స్పందన పరిచర్యలు బహుగా విస్తరించాలని నా ప్రార్థన.

**– శ్రీమతి పి. మార్త, కర్నూలు**

**సిద్ధాంత సత్యాలు :**

మీరు ప్రచురించుచున్న స్పందన పత్రిక ప్రతినెలా చదివి మేలు పొందుచున్నాము. అందు ఆధ్యాత్మిక వ్యాసములు ముఖ్యంగా బైబిలు సిద్ధాంత సత్యాలు, మారిన జీవిత సాక్ష్యాలు మాకెంతో బలాన్ని కలుగ చేస్తున్నాయి. దేవునికి స్తోత్రములు.

**– బ్రదర్ హెచ్.దివాకర్, హైదరాబాద్**

**సాక్ష్యం ఎంతో ఆదరించింది :**

స్పందన పత్రిక చదువు తుంటే ఇంకా చదవాలనిపిస్తుంది. ఆరార్కే, దేవసహాయం గార్ల ప్రసంగాలు ఎంతో బాగున్నాయి. ఈ నెల పత్రికలో ప్రచురించిన దీపగారి సాక్ష్యం నాకాళ్లను లేడి కాళ్ళుగా చేసి.. ఎంతో ఆదరణకలిగించింది. మాకుటుంబ ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం దయతో ప్రార్థించండి.

**– శ్రీమతి దోరతి జయపాల్, నిజామాబాద్**



## సంపాదకీయం :

# జ్ఞాపకకర్త

క్రీస్తులేని వారికి దేవుడు లేడు. పరిశుద్ధాత్మ లేనివాడు క్రీస్తువాడు కాదు. పరిశుద్ధాత్మ మనలో వుండి చేసే సేవ అమోఘమైనది. ఈ సందర్భంలో మనం ఓ సత్యాన్ని గ్రహించాలి. యేసునామమున మనం ప్రార్థిస్తున్నామంటే, యేసు స్థానంలో నిలిచి, యేసు అడిగినట్టే అడుగుతున్నామని అర్థం. యేసు ఆశయాలకు అనుగుణంగా అడుగుతున్నామన్నమాట. అలాగే పరిశుద్ధాత్మ యేసు నామమున వచ్చాడు. అంటే యేసు స్థానంలో వున్నాడని అర్థం. యేసులేని లోటు భర్తీ చేస్తూ ఆయన చోటును నింపుతున్నాడు. యేసుకున్న వన్నీ పరిశుద్ధాత్మకు యివ్వబడినవి. పరిశుద్ధాత్మ యేసు సంగతులే తీసుకొని, మనకు నేర్పుతాడు. చూపుతాడు. ఈయన యేసును గురించే సాక్ష్యమిస్తాడు. పరిశుద్ధాత్మ చేసేదంతా యేసు మహిమకోసమే!ఆధ్యాత్మిక పరిపక్వత దృష్ట్యా పరిశుద్ధాత్మ మనకు అన్నీ నేర్పుతాడు. మనలను సుక్షితులను చేస్తాడు. పరిశుద్ధాత్మ గొప్ప జ్ఞాపకకర్త. యేసు విషయాలు, బైబిలు వచనాలు మనకు సందర్భోచితంగా జ్ఞాపకం చేస్తాడు. ఈయన జ్ఞాపకాత్మ. కొత్త సత్యాలు గూడా బయలు పరుస్తాడు. ప్రత్యక్షాత్మ పౌలు, పేతురు, యోహాను మొదలైన రచయితలకు పరిశుద్ధాత్మ యిచ్చిన ప్రత్యక్షమే కొత్త నిబంధనంతా! 2 తిమోతి 3:16 లేఖనమంతా దైవావేశం వల్ల కలిగిందే. సత్య దేవుని సత్యవాక్కులే. బైబిలు గ్రంథం. సోదరీ, సోదరులారా! గ్రహించండి. త్వరలో వాక్యపు కరువు రాబోతుంది. ఆమోసు 8:11 ఆత్మపూర్ణులై వుండాలి. జాగ్రత్త.

క్రీస్తునందు భవదీయుడు మీ

**మీ ఆరార్కే**

# మనలో మాట

క్రీస్తునందు ప్రియ పాఠకులకు

ప్రభువు వారి దివ్యనామమున హార్దిక శుభాకాంక్షలు. మరో మాసం మిమ్మును స్పందన ద్వారా కలుసుకునే దేవుని కృపకోసం దేవునికి స్తోత్రాలు సమర్పిస్తున్నాము.

మార్చినెల వచ్చిందంటే పిల్లలంతా బిజిబిజిగా ఉంటారు. వారికోసం భాద్యత కలిగిన తల్లిదండ్రులు కూడా ఒకింత టెన్షన్‌గా ఫీలవుతూ ఉంటారు. పరీక్షలు ఎలా జరుగుతాయి. క్వచ్చన్ పేపర్లు ఎలా వస్తాయి. మా అబ్బాయి లేదా అమ్మాయి ఎలా రాస్తారో ఏమో!! ఒక వేళ పాసయితే తరువాత కాలేజీలు, యూనివర్శిటీలు ఎక్కడ ఏమిటి? అబ్బో ఎన్ని ఆలోచనలో?!!

అయితే దేవుని బిడ్డలమయిన మనకు భవిష్యత్తును ఎరిగిన దేవుడు, మనల్ని సదా నడిపించే దేవుడు మనకున్నాడు. నా కిష్టమయిన బైబిలు వచనము – రోమా 8.28. దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తమూ సమకూడి జరుగుచున్నవని ఎరుగుదము. అలాగే మత్తయి 6.33 ఆయన రాజ్యమును నీతిని మొదట మీరు వెదకుడి. అప్పుడవన్నియు మీ కనుగ్రహించబడును.

శరీరంలో మనమున్నాము గనుక ఆతుర్దా, ఏంజరుగుతుందోనని గాబరా పడటం పరిపాటి. అయితే దేవుని వాగ్దానాలమీద మనం ఆనుకున్నపుడు దేవుడు మన జీవితాల్లో అద్భుతాలు చేయటం మనం చూస్తాము. నాకు తెలిసిన ఓ సహోదరి ఉంది. ఐదుగురు ఆడ పిల్లలు. భర్త చనిపోయాడు. పెద్దగా చదువులేదు. భర్త ఆఫీసులో ఏదో అటెండరు పోస్టు ఇచ్చారు. దేవుని సేవకు ధారాళంగా ఇచ్చేది. దైవజనులకు ఆతిథ్యమిచ్చే గృహంగా ఆ ఇంటికి పెట్టింది పేరు. వారువీరు ఆ సహోదరికి సలహా ఇచ్చేవారు. 'అమ్మా, నీకు ఐదుగురు ఆడపిల్లలు. తండ్రిలేని వారు. ఎందుకు దేవుని సేవకు అంత ఖర్చు చేస్తావు. కొంచెం నీ పిల్లల భవిష్యత్తు కూడా ఆలోచించు'. అయితే ఆ సహోదరి ఏమని చెప్పేదో మీరూహించ గలరా? అద్భుతాలు చేసే ప్రభువు నాకున్నాడమ్మా! దేవుని వాక్యం ప్రకారం నేను జీవిస్తున్నాను. ఆయన చేయమని చెప్పినట్టు నేను చేస్తున్నాను. నా విషయంలో నా ప్రభువే చూచుకుంటాడు. ఎంతటి విశ్వాసం. ప్రభువు మీద ఎంత ఆధారపడింది.

తనను నమ్మినవారికి ఏ కొదువా లేకుండా మేలులు చేసే ప్రభువు నమ్మదగినవాడు. ఐదుగురు ఆడ పిల్లలకు వివాహాలయ్యాయి. ఒక్కొకరు ఒక్కొక దేశంలో ఇపుడు ఉన్నారు. ఆశ్చర్యం!!! అవును మన ప్రభువు ఆశ్చర్యకరుడు. ఆయనకు మన జీవితాలను అప్పగించుకుంటే ఆయన తప్పక మన ఆశలు తీరుస్తాడు.

ఈ పరీక్షల సమయాలలో కూడా స్పందన ఆధ్యాత్మిక కుటుంబంలో పరీక్షలకోసం సిద్ధపడే పిల్లలందరి పక్షంగా ప్రార్ధనలు చేద్దాము. యాకోబు 1.5, యిర్మియా 33.3 లోని వాగ్దానాల ప్రకారం పిల్లలకు కావాల్సిన జ్ఞానము, జ్ఞాపకశక్తి, ఆరోగ్యము, బలము ప్రభువే ప్రసాదిస్తాడు.

ప్రక్కన పేజీలోని వివరాలు ఓ పోస్టు కార్డు మీద రాసి స్పందనకు పంపండి. దేవుని బిడ్డల గృహాల్లోని పిల్లలందరి పక్షంగా ప్రత్యేకంగా విజ్ఞాపన చేద్దాము.

బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తమయి ఉన్నాయి.

*వందనములతో ప్రభువు పరిచర్యలో మీ సోదరుడు*

**దేవసహాయం దండల**





పరీక్షలవ్రాసే విద్యార్థినీ విద్యార్థుల కోసం

# ప్రత్యేక ప్రార్ధనలు

**యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవునిదయయందును,మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను. లూకా 2.52**

ఈ వాక్య భాగంలో 4 విషయాలు గమనించండి. మన ప్రభువైన యేసుక్రీస్తువారు బాలుడుగా ఉన్నపుడు (1) జ్ఞానంలో (2) వయస్సులో (3) దేవుని దయలో (4) మనుష్యుల దయలో వర్ధిల్లాడు. ఇదే మాటలను లూకా 2.40లో కూడా ఇదే మాట చదువుతాము. ***బాలుడు జ్ఞానంతో నిండుకొనుచూ, ఎదిగి బలము పొందుచుండెను. దేవుని దయ అతని మీదనుండెను.*** మన కుటుంబాలలో ఉన్న పిల్లలుకూడా బాలుడైన యేసయ్యలా వర్ధిల్లుతూ ఉండేందుకు, ప్రత్యేకించి రాబోయే పరీక్షలలో కావాల్సిన జ్ఞానము, జ్ఞాపకశక్తికోసం ప్రార్ధిద్దాం. పిల్లలూ,

**1) మీరు పరీక్షరాసే తేది–**

**2) ఏ సబ్జక్టు మీకు కష్టమనిపిస్తోంది –**

**3) మీ అడ్రసు మిగతా వివరాలు** వ్రాసి ఈ రోజే మాకో పోస్టుకార్డు రాయండి.

దైవజనులు, ప్రార్ధనాయోధులు ప్రత్యేకంగా విజ్ఞాపన చేస్తారు. పరీక్షలకు సిద్ధపడే ప్రతి ఒక్కరూ క్రింద ఇవ్వబడిన రెండు వచనాలను కంఠతా చేయాలని మనవి చేస్తున్నాము.యాకోబు 1.5, యిర్మియా 33.3 ఈ వాగ్దానాలు ఎంతో అభయాన్ని ఆదరణను ప్రసాదిస్తాయి అనటంలో ఎలాంటి సందేహమూ లేదు. దైవాశీస్సులు.



**FORM IV (See rule 8)**

| | | |
|---|---|---|
| 1. | Place of publication: | Vijayawada |
| 2. | Periodicity of its Publication: | Monthly |
| 3. | Printer's Name | D.Devasahayam |
| | Whether Citizen of India: | Yes |
| | *(If foreigner, state the country of origin)* | |
| | Address | 30-3-13 Durgagraharam Vijayawada 520002 |
| 4. | Publisher's Name | D. Devasahayam |
| | Whether citizen of India | Yes |
| 5. | Editor's Name | D. Devasahayam |
| | Whether citizen of India | Yes |
| | Address | 30-3-13 Durgagraharam Vijayawada 520002 |
| 6. | Name and address of the Owner | D. Devasahayam 30-3-13 Durgagraharam Vijayawada 520002 |

*I, **D. Devasahayam** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.*

Sd/-

March 1, 2007. **D. Devasahayam** Publisher




దేవుని దృష్టిలో పురుషుడని స్త్రీ అని తేడా ఏమీలేదు. అందరూ రక్షణకు అభ్యర్థులే. విశ్వాసులైన స్త్రీ పురుషులందరు దేవుని మహిమార్థమై జీవిస్తారు. దేవుడు పక్షపాతి కాదు. అందరూ దైవసేవకు తగిన వారే. క్రీస్తు కొరకు జీవించి ఆయనను సేవించటానికి అందరికీ పిలుపు ఉంది. యోవేలు ప్రవచనం ఈ సందర్భంలో గుర్తించదగింది.అపో. 2:17 మనష్యులందరి మీద నాఆత్మను కుమ్మరిస్తాను. మీ కుమారులు మీ కుమార్తెలు ప్రవచిస్తారు. మీ వృద్ధులు కలలు కంటారు. ***నా దాసుల మీద, దాసురాండ్ర మీద*** నా ఆత్మను కుమ్మరిస్తాను. వారు ప్రవచిస్తారు బైబిలులో ఎందరో మహిళలు దేవుని సేవలో కృతార్థులయ్యారు. పరిశుద్ధాత్మ పూర్ణులైన స్త్రీలు ఘనమైన సేవ చేశారు.

1. **హవ్వ :** మానవ సృష్టిలో ఈమె ప్రథమ మహిళ. దేవుని కృపాసాధనమై విమోచనాత్మక భూమిక నిర్వహించాలని దేవుని కృప ఆమెను వెన్నాడుతూనే ఉంది. ఆమె హెబెలుకు ప్రతిగా షేతును కన్నది. అప్పటి నుండి భూమి మీద ప్రార్థన అనేది మొదలైంది.
2. **శారా :** ఈమె తన భర్తకు ఎంతో విధేయురాలు. ఆదర్శ మహిళ కుటుంబంలో దేవుడు ఏర్పరచిన క్రమాన్ని గౌరవించింది.
3. **రిబ్కా :** ఈమెలో సేవా భావం స్పష్టంగా కానవస్తుంది. తాను ఇస్సాకును చూడకయే ప్రేమించింది. ఆమె తీర్మానాన్ని దేవుడు ఆశీర్వదించాడు.
4. **సెలోపెహాదు కుమార్తెలు :** ధైర్య సాహసాలు గల పిల్లలు. స్త్రీలకు కూడా పురుషులతో సమాన హక్కులు కావాలని పోరాడి గెలిచిన ధన్య జీవులు, భక్తి గల పిల్లలు.
5. **దెబోరా :** అనేక వరాలుగల సేవిక. స్త్రీ అనేక విధాలుగ దేవుని సేవ చేయ గలదని నిరూపించింది. ఆత్మపూర్ణురాలు. తన చుట్టూరా ఉన్న లోకాన్ని ఆధ్యాత్మికంగా ప్రభావితం చేసింది.
6. **రూతు :** అన్యురాలైనా దేవుని కుటుంబంలోనికి వచ్చిన ధన్యురాలు. ఆమె దీక్ష సౌశీల్యం అత్తతో సయోధ్య నమ్రత - ఇవే ఆమె ఆధ్యాత్మిక అలంకారాలు.
7. **హుల్దా :** గొప్ప ప్రవక్తిని. ఈమె గౌరవ ప్రదమైన ఈమె వైఖరి ఎంతైనా ప్రశంసనీయం, విశ్వసనీయురాలు. జ్ఞానము కలిగి ఫలవంతమైన సేవ చేయటానికి మహిళలకు గొప్ప ఆదర్శ ప్రాయురాలు.
8. **ఎస్తేరు :** దేవుని యందు అచంచల విశ్వాసము గలరాణి. ఉపవాస ప్రార్థన విలువ నెరిగిన భక్తురాలు. తన జాతి కోసం "నేను చస్తే చస్తాను." అని చెప్పగలిగిన సాహసికురాలు. తన మీదికి ఎన్ని వత్తిడులు వచ్చిన జ్ఞానంతో సహసంతో నేర్పుగ వ్యవహ రించిన నాయకురాలు.
9. **మరియ :** యేసును కన్నతల్లి. భక్తురాలు నమ్మకమైన తల్లి. దేవుని మాటను శిరసావహించిన విధేయురాలు. దేవుని మహిమ కోసం. నిరాధారమైన నిందను భరించిన ధన్యురాలు. యేసు చెప్పినట్లు చెయ్యండి అని ఉపదేశించిన ఉత్తమ మహిళ.
10. **హన్నా ప్రవక్తిని :** వృద్ధురాలు దేవుని అభిషేకం పొందిన భక్తురాలు. నిరీక్షణతో ప్రభువు రాక కొరకై కనిపెట్టిన విశ్వాసి.
11. **మగ్దలేనే మరియ :** సైతానీయ బంధకాల నుండి విమోచించబడి ఫలవంతమైన భక్తి జీవితము గడిపిన యేసు శిష్యురాలు. ఆమెలో దేవుని విమోచనాత్మక కృపను స్పష్టంగా చూడవచ్చు.
12. **మరియ మార్తలు :** ఈ అక్క చెల్లెండ్లు విభిన్న శాఖలలో నమతౌల్యాన్ని పాటించి ప్రభువును సేవించారు. మార్త ప్రభువు కొరకు సేవ చేసింది. మరియ ప్రభువుకు సేవ చేసింది.
13. **ఫీబే :** ఈమె మంచి పేరు గడించిన దైవ సేవిక. సువార్తికురాలు. ప్రభువు కోసం ప్రకాశించింది.
14. **ఫిలిప్పు కుమార్తెలు :** దేవుని వాక్యాన్ని ప్రకటించారు. ఆదిమ సంఘంలో పరిశుద్ధాత్మ చేత నింపబడిన సోదరీ మణులు.

సోదరీ సోదరులారా ముగింపులో ఒక మాట చెపుతాను. - I పేతురు 3:1 స్త్రీలారా మీరు మీ స్వపురుషులకు లోబడి ఉండండి. వారిలో ఎవరైన వాక్యమునకు అవిధేయులైతే వారు భయముతోకూడిన మీ పవిత్ర ప్రవర్తన చూచి, వాక్యము లేకుండానే తమ భార్యల నడవడి వలన రాబట్టవచ్చు. దేవుడు మిమ్మును 2007 సంవత్సరమంతా శుభములతో నింపి ఆశీర్వదించును గాక ! ఆమెన్ !

ఆధ్యాత్మిక లోతులు



# హన్నా ప్రార్థన

డా: దేవసహాయం ఉండల

హన్నా ప్రార్ధన మనందరికీ తెలుసు. దేవుని వాక్యాన్ని జాగ్రత్తగా ధ్యానిస్తే హన్నా జీవితంలోని అనేక విషయాలు మనకెన్నో ఆధ్యాత్మిక పాఠాలు నేర్పిస్తాయి. ముందుగా ఒక్క విషయాన్ని మనం గమనించాలి.

**ఈకాబోదు (1 సమూయేలు 1:21)**

ఈ మాటకు 'ప్రభావము పోయెను' అని అర్థం. ఏలీ కోడలు, ఫినెహాసు భార్య చనిపోతూ కుమారుని కని ఈ పేరు పెట్టింది. దేవుని సన్నిధికి గుర్తుగా వున్న మందసం పట్టబడి పోయింది, దేవుని మహిమ ప్రభావాలు కూడా ఇశ్రాయేలులో నుండి చెరపట్టబడి పోయింది. పోయిన ఈ మహిమ తిరిగి వచ్చినట్టు దేవుని వాక్యములో 2 దినవృ 7:1లో చదువుతాము. **'యెహోవా తేజస్సు మందిరము నిండ నిండెను'**. ఈ మహిమ రావటానికి దేవుడు నలుగురు వ్యక్తులను వాడుకున్నాడు.

1. హన్నా
2. సమూయేలు
3. దావీదు
4. సొలోమోను.

**హన్నా జీవితంలో కొన్ని ప్రాముఖ్య విషయాలు గమనిద్దాం.**

1. ఏటేటా దేవుని మందిరానికి వెళ్లేది. (1:3)
2. భోజనం చేసేదికాదు (1:7)
3. బహుదుఃఖముతో ప్రార్థించేది (1:7)

అయినా ఆమె ప్రార్ధనకు జవాబు రాలేదు. అనేకసార్లు దేవుని చిత్తానుసారంగా లేని మన ప్రార్థనలకు జవాబు పొందలేము. చాలాసార్లు మన ప్రార్ధనలో స్వార్థం ఉంటుంది. మన ప్రార్ధనలు దేవుని మహిమ కోసం లేకుండా ఉంటున్నాయి.

**ఇక్కడ గమనించాల్సిన కొన్ని సత్యాలున్నాయి.**

3 వచనంలో ఆ రోజుల్లో ఏలికుమారులు హొఫ్నీ ఫినేహాసు యాజకులుగా ఉన్నారు. వీరి ప్రవర్తన గురించి దేవుని వాక్యంలో 5 సంగతులు ఉన్నాయి.

## యాజకులైన ఏలీ కుమారుల పాపాలు

**1.యెహోవాను ఎరుగని వారు (వ.12)**

ఇదెంత విడ్డూరం! వారు యాజకులుగా ఉండి యెహోవాను ఎరుగని వారట! అంటే అదేదో ఉద్యోగంలానో, పొట్టికూటికోసమో యాజకత్వాన్ని జరిగిస్తున్నారన్నమాట. ఈ రోజున కూడా ఇదే తంతు జరుగుతూ ఉండటం మనం గమనిస్తాము. ప్రభువును వ్యక్తిగత రక్షకునిగా ఎరుగనివారు, సేవా పిలుపు లేని వారు అనేక మంది దైవసేవ చేస్తున్నామని చెబుతూ ఉంటారు. నాన్న ఫాదిరీ కాబట్టి, తాత బిషప్ కాబట్టి, తాతలు తండ్రులు సంపాదించిన ఆస్తులు చాలా ఉన్నాయి కాబట్టి సేవకు వచ్చిన వారనేకులు నేడు కనిపిస్తున్నారు. ఈ రోజున ప్రత్యేకించి మన రాష్ట్రంలో దేవుని సేవ అంటే చాలా సులువుగా బ్రతకవచ్చు. కష్టపడాల్సిన అవసరం లేదు. ప్రార్ధన చేస్తామని ఏ క్రైస్తవ గృహాన్ని దర్శించినా ఎంతో కొంత కానుక ఇస్తారు. మంచి భోజనం పెడతారు. అనేక మందికి దేవుని సేవ భక్తికాదు, కేవలం భుక్తి.

**2. మిక్కిలి దుర్మార్గులు. (వ 12)**

ఎంత భయంకరమైన మాట ఈ యాజకులను గురించి దేవుని వాక్యంలో ఉన్నది. గమనిస్తే భయమేస్తుంది. దేవుని సేవకులమని చెప్పుకునే వారిలో ఈలాంటి భయంకర మైన వ్యక్తులు కూడా ఉన్నారు. ఎంత దుర్మార్గతను జరిగిస్తారో చెప్పలేము. ప్రజలకు మాత్రం చాలా భక్తులలాగా, అతి పరిశుద్ధులులా, గొప్ప దైవజనులుగా పేరొందిన వారి దగ్గర పనిచేసేవారిని అడిగితే వారి బతుకులు బయలుపడతాయి.

**3. నైవేధ్యము విషయంలో అసహ్యులు (12-17)**

షిలోహులోని నాటి ఇశ్రాయేలీయులు బలి అర్పించాక మాంసము ఉడుకుచుండగా మూడు ముండ్లుగల కొంకిని ఉడుకుచున్న పాత్రలోనికి గుచ్చినపుడు ఆ కొంకిలకు బయటకు వచ్చినది యాజకుని వంతు. కాని ఏలీ కుమారుల పనివాడువచ్చి బలవంతంగా పచ్చిమాంసమును తీసుకొనే వాడు.

బలవంతంగా దేవుని కానుక పేరట ప్రజల వద్ద వసూలు చేసే దేవుని సేవకులు ఈ రోజునకూడా ఉన్నారు. కొన్ని సంఘాలు న్నాయి ఈ నెల పొరపాటున మీరు దశమ భాగం చెల్లించలేదనుకోండి. వెంటనే పాస్టరు గారు ఇంటికి వస్తారు. దశమ భాగం వెంటనే చెల్లించకపోతే మీ ఇంటి మీదికి ఏదో కీడు తప్పక వస్తుందంటూ శాపనార్థాలు చెప్పి ప్రజలను భయపెడుతుంటారు. ఏలీ కుమారుల తంతు.

**4. వ్యభిచారులు (వ.22)**

ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము దగ్గరకు సేవ చేయుటకు వచ్చిన స్త్రీలతో శయనించేవారని దేవుని వాక్యములో వ్రాయ బడివుంది. పాపాన్ని పాపంగానే బైబిలు ఖండిస్తుంది. మసిపూసి మారేడు కాయను చేయాలన్నట్లు ప్రయత్నించదు, దేవుని వాక్యం. ప్రత్యక్ష గుడారంలో యాజకులుగా ఉన్న వీరి జీవితాల్లోని ఈ ఘోరపాపం దేవునికి ఎంతో కోపాన్ని తెప్పించింది.

దేవునికి ఎంతగానో కోపం తెప్పించే పాపాలు రెండు 1. విగ్రహారాధన. 2. వ్యభిచారము, జారత్వము. దేవుని కోసం ఇశ్రాయేలీయుల మీద రగులు కోటానికి ఈ రెండు పాపాలు దేవుని ప్రజలు చేసేట్టు చూడమని ఓ చెడ్డ సలహా బిలాము బాలాకు రాజుకు చెప్పిన సంగతి మనందరికీ తెలుసు!

**5. తండ్రికి అవిధేయులు (వ.25)**

ఏలీ కుమారులను పిలిచి గద్దించలేదు. బహుశా భయపడ్డాడేమో! అయ్యో పిల్లలు పెద్దాళ్లయ్యారు. పాపాన్ని- పాపం ఖండించట మెందుకు? కొంచెం మెల్లగా, సుతిమెత్తగా గద్దిద్దామనుకున్నాడు.

ఉదాహరణకు - విషం ఉన్న సీసా ఒకటి మీ ఇంట్లో ఉంది. అందరూ జాగ్రత్తగా ఉండేట్లు దాని మీద 'విషము' అని రాసి పెడతారా? లేదా మరేమాటైన రాసి పెడతారా? దాని జోలికి ఎవరూ వెళ్లకుండా ఉండేట్లు విషము అనే రాస్తారు కదా! అలాగే పెద్దలయిన వారు మరిముఖ్యంగా సేవలో ఉన్నవారు పాపాన్ని పాపంగానే గద్దించాలి. సరిపెట్టుకుని పోయే ధోరణి చాలా ప్రమాదం.

ఏలీ తనకుమారులను గట్టిగా గద్దించలేదు. బుద్ధి చెప్పలేదు. చేజేతులా వారి

నాశనానికి కారణమయ్యాడు.

ఇదీ నాటి ప్రత్యక్షగుడారంలో పరిస్థితి. ఈ రోజున కూడా అనేక సంఘాలలో పరిస్థితి ఇలానే ఉందంటే ఆశ్చర్యం లేదు. అందరూ అక్కడి పరిస్థితులను గురించి మాట్లాడుకుంటారు, అయ్యో పరిస్థితి ఇలా అయిపోయిందే అని విచారిస్తారు గాని ప్రార్థించేవారు బహుతక్కువ మంది ఉంటారు.

**హన్నా విశిష్ఠ ప్రార్థన**

అయితే ఇక్కడ హన్నా ప్రార్థన చేస్తోంది. ఏమని? "ప్రభూ, నీ సేవకురాలనైన నాకు మగపిల్లను దయచేసిన యెడల" అనే ప్రార్థన మీరు గమనించండి. అసలు హన్నా సమస్య ఏమిటి? పిల్లలు. తనకు ఆడపిల్లయినా, మగ పిల్లాడయినా ఫరవాలేదు. కాని ఆమె ప్రత్యేకంగా కుమారుని కోసం ప్రార్థిస్తోంది. అంత మాత్రమే గాక కుమారుణ్ని ప్రసాదిస్తే తిరిగి దేవునికే ఇచ్చివేస్తానని ప్రార్థన చేస్తుంది.

గమనించాలి. హన్నాకు ఈ ఆధ్యాత్మిక పరిపక్వత ఏలా వచ్చిందో చెప్పలేము గాని తన ప్రార్థన, దేవుని అవసరతను గుర్తించి ప్రార్థిస్తోంది. అనేకసార్లు దేవుని అభీష్టానికి అనుగుణంగా లేని మన ప్రార్థనలకు జవాబు రాదు. అనేక సార్లు మన ప్రార్థనలు ఎంతో స్వార్థంతో ఉంటాయి. ప్రార్థన ప్రారంభించే మంటే చాలు, ప్రభువా, నాకు అదివ్వు, ఇదివ్వు - ఓ షాపింగ్ లిస్టులా ఉంటుంది. దురుద్దేశ్యంతో అడిగితే పొందుకోము అని వాక్యం (యాకోబు 3.4) చెబుతోంది. ఎలా ప్రార్థించాలి. చాలా విషయాలు దేవుని వాక్యంలో ఉన్నాయి గాని 1యోహానులో ఉన్న మూడు విషయాలు ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకుందాము.

1. ఆయన ఆజ్ఞలు గైకొనాలి(3.22)
2. ఆయనదృష్టికిఇష్టమైనవిచేయాలి (3.22)
3. ఆయనచిత్తానుసారంగా అడగాలి(5.14)

సరే, హన్నా విషయానికి వద్దాము. ఆమె ప్రత్యక్షగుడారంలో, దేవుని సేవలో ఉన్న అవసరతను గుర్తించింది. పరిచర్యజరిగించటానికి ఓ మంచి యాజకుడు అవసరము. లేక కోల్పోయిన దేవుని మహిమ తిరిగి రావాలంటే ఓ మంచి దేవుని సేవకుడు అవసరము.

ఆహా! అలాంటి తల్లులు ఎందరుంటారో కదా! వెంటనే ఆమె ప్రార్థనకు జవాబు వస్తుంది. దేవునికిచ్చిన మాట ప్రకారము దేవుని మందిరానికి బాలుడైన సమూయేలును యాజకత్వపు సేవకు ఇచ్చింది. గొప్ప ప్రవక్తగా సమూయేలు పేరెన్నిక గన్నాడు. హన్నావలె మనము కూడా దేవుని హృదయాన్ని దేవుని అవసరతను ఎరిగి ప్రార్థించే వారిమిగా ఉందుము గాక!!!







# మధ్యవర్తి

-దెబోరా డేనియల్




విమల, రాజు, కుమార్ తండ్రి చెబుతున్న కథను ఏకాగ్రతతో విన్నారు. అది రాడ్నీ అనే పేద కుర్రాడి కథ. చాలా కాలం క్రిందట అతడో దూరదేశంలో నివసించాడు. ఆ దేశాన్ని పరిపాలిస్తున్న రాజు చాలా దయగలవాడని రాడ్నీ విన్నాడు. అందువల్ల తనకు సహాయంచేయమని అడగడానికి రాజు దగ్గరకు వెళ్ళాలని అతడు నిశ్చయించు కున్నాడు.

రాజ భవనాన్ని సమీపించగా సింహ ద్వారం వద్ద భటుడు అతన్ని ఆపివేశాడు. తాను రాజు సహాయం కోరడానికి వెళ్తున్నానని రాడ్నీ వివరించాడు. అయినా భటుడు లోనికి వెళ్ళనీయలేదు. ఇప్పుడేం చెయ్యాలి? అన్న ఆలోచనలో పడ్డాడు రాడ్నీ. " ఆ నాకు తెలుసు. ఆ వెనుకగా పోయి గోడ దూకి లోపలికెళ్తాను" అనుకొన్నాడు. గోడ ఎక్కకముందు అటూ ఇటూ చూశాడు. ఎవ్వరూ లేరు! భలే, ఇది చాలా సులువైన మార్గం అని గోడపైకి ఎగబ్రాకాడు. కాని అంతలోనే భయంకరంగా అరుస్తూ కొన్ని కుక్కలు రాడ్నీ వైపు దూసుకు వచ్చాయి. భయంతో అతడు వెనక్కి దూకేశాడు. ఈ పద్ధతి పనిచేయదని తెలిసిపోయింది. ఇక మిగిలింది ఒక్క సింహద్వారమే. మళ్ళీ కాళ్ళీడ్చుకొంటూ వెనక్కి వెళ్ళి నిరాశతో రోడ్డు ప్రక్క కూల బడ్డాడు.

అంతలో ఒక గుర్రాలబండి వచ్చి నిలిచింది. అందులో నుండి ఒక యువకుడు క్రిందికి దిగాడు. "బాబూ, ఇలా కూల బడ్డావు విషయమేమిటి?" అని ప్రశ్నించాడు. రాడ్నీ తన సంగతి వివరించాడు. యువకుడు వెంటనే "నాతో రా" అన్నాడు. ఆయన ఆజ్ఞకు రాజప్రసాదం తలుపులు తెరుచుకున్నాయి. వాళ్ళులోపల ప్రవేశించారు మళ్ళీ కుక్కలు అరిచాయి. రాడ్నీ భయంతో బిగుసుకు పోయాడు. ఆ యువకుడు

ఆజ్ఞాపించగానే అవి నోరు మూసుకున్నాయి. ఇదంతా చూచి రాడ్నీ ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. "నీకు అందరూ ఇలా లోబడుతున్నారేమిటి?" అని అడిగాడు.

యువకుడు చిరునవ్వుతో "నేను యువరాజును కాబట్టి ఇప్పుడు మనం వెళ్ళి నా తండ్రిని అంటే రాజుగార్ని చూద్దాం" అన్నాడు. ఈ విధంగా రాడ్నీ రాజదర్శనం చేసి, సహాయం పొందాడు.

మరి నీవూ రాడ్నీ లాంటి వాడివా? నీవు కూడా ఒకానొక దినాన రాజులకు రాజైన దేవుణ్ని చూచి ఆయనతో పరలోకంలో నివసించాలని ఆశిస్తున్నావా? రాడ్నీకి "మధ్యవర్తి"గా యువరాజు నిలిచాడు. ఆయనతో పరిచయం అవ్వడం వల్లనే రాడ్నీ రాజసముఖానికి వెళ్ళగలిగాడు. నీ విషయంలో కూడా అదే నీ అంతట నీవు పరలోకం చేరలేవు. నీకో 'మధ్యవర్తి' కావాలి. యేసుప్రభువు ఒక్కడే ఆ పని చేయగలడని బైబిల్ చెబుతుంది. మన మధ్యవర్తి యేసే. నీవాయనను ఎరిగి ఉంటే ఆయన ఒకానొక దినం నిన్ను పరలోకంలో వున్న దేవుని యొద్దకు చేర్చుతాడు. నీవాయనను ఎరుగుదువా? లేదా అయితే ఇప్పుడే నీవు ఎరుగగలవు. యేసయ్యను నీ హృదయంలో రమ్మని అడుగు. నీవును యేసును విశ్వసించిన వారందరును ఆయనతో కలిసి పరలోకంలో నిత్యత్వంలో నివసించగలరు. భక్తుడైన యోబు కూడ తనకు ఒక మధ్యవర్తి ఉండాలని కోరుకున్నాడు. ప్రభువైన యేసు నీకు సహాయం చేయును గాక. ఆమెన్.

ఈ క్రింది వాక్యం కంఠత చెయ్యి

**"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే, ఆయన క్రీస్తు యేసను నరుడు" 1 తిమోతి 2:5.**


చదవండి ! పుస్తక పరిచయం చదివించండి !!!

**వధింపబడిన దేవుని గొర్రెపిల్ల**



శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు రాసిన అమూల్య గ్రంథం. ఇందులో క్రీస్తు జననం, మరణ పునరుత్థానాలు, సిలువపై యేసు పలికిన ఏడు మాటల వివరణ, పన్నెండు మంది శిష్యుల జీవిత చరిత్ర, మాతృమూర్తి ప్రేమ మొదలైన అంశాలను రచయిత్రి చక్కగా వివరించారు. రానున్న ఈస్టరు దినాలలో దైవజనులు, విశ్వాసులు ధ్యానించడానికి వీలుగా 40 ప్రసంగాలతో తయారు చేయబడినాయి. ప్రతి ఒక్కరు చదువవలసిన గ్రంథం. యం.ఓ.లు పంపవలసిన అడ్రస్

**పేజీలు 200.**
**వెల : 40/- రూ॥లు**
**(పోస్టేజితో కలిపి)**

**శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు**
**నెహ్రూ నగర్ కాలనీ, విశాఖపట్నం - 2.** ఫోన్ : (0891) 2566958

యం.ఓ.ఫారంలో వున్న కూపన్‌పై మీ అడ్రస్ తప్పని సరిగా రాయండి.




## సభల నివేదిక

దేవుని మహాకృపలో జనవరి, ఫిబ్రవరి మాసాల్లో క్రిష్ణా జిల్లా చల్లపల్లిలోను, ప్రకాశం జిల్లా చీరాల ఓడరేవులోను శాంతి, సువార్త మహాసభలు నిర్వహించటానికి ప్రభువు కృప చూపారు. చల్లాపల్లి సభల ఫోటోలు గత నెల సంచికలో ప్రచురించాము. చాలా కాలంగా ఈ ప్రాంతానికి వెళ్లాలని ఆశతో ప్రార్థిస్తూ వచ్చాము.

ఈ సభలకు ఎంతో సహకరించిన రెవ. డా. మోజెస్ సుదర్శన్ గారు, కుటుంబ సభ్యులు ఎంతో అభినందనీయులు. స్థానికంగా ఉన్న పాస్టర్ల ఫెలోషిప్ వారు ఎంతో సహకరించారు.

ఆశించినంతగా ఈ సభలు జరుగకపోయినా జరిగినంత మట్టుకు దేవునికి మహిమకరంగా జరిగాయని ప్రభువును స్తుతిస్తున్నాము.

ఈ సభలలో ఆచార్య ఆరార్కే మూర్తిగారు, బిషప్ కూపర్ గారు, డా॥ రేమండ్ గారు దేవుని వాక్యాన్ని భోదించారు. అనేక మంది రక్షణకోసం తీర్మానం చేసుకున్నారు. వీరి కోసం ప్రత్యేకంగా మీరు ప్రార్థించాలని కోరుతున్నాము.

ఈ సభల కోసం సుమారు లక్షరూపాయలకు పైగా ఖర్చయ్యాయి. పాఠకులు ప్రార్థించాలని మనవి.

**చీరాల ఓడరేవు**

గత సంవత్సరంవలె ఈ సంవత్సరం కూడా చీరాల ఓడరేవులో సభలు జరుపటానికి ప్రభువు కృప చూపారు. రెండు రోజులు పాస్టర్ల సమావేశములు, మూడు రోజుల సభలు జరిగాయి. స్థానికంగా పాస్టర్ క్లైమెంత్‌బాబు గారు, పాస్టర్ రత్నరాజు, ఇతర పాస్టర్లు ఎంతో సహకరించారు. అనేక మంది రక్షణ కోసం తీర్మానం చేసుకున్నారు. వీరందరి కోసం మీ ప్రార్థనలు కోరు చున్నాము.

ఈ సభలకు, పాస్టర్ల సదస్సుకు సుమారుగా 60 వేల రూపాయలు ఖర్చయ్యాయి. ఖర్చులను గురించి పత్రికలో రాయడానికి గల కారణమేమంటే మీరు ఈ సేవకు పంపే ప్రతిరూపాయి ప్రార్థనా పూర్వకంగా దేవుని సేవకు ఖర్చుచేయబడుతుంది అని మీకు తెలియజేయటం కోసమే! ప్రార్థించండి ప్రభువును ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి గ్రామాలలో సువార్తనందించే ఈ సేవలో మీరూ పాలిభాగస్తులు కండి. దైవాశీస్సులు.

## ఆరార్కే గాన సందేశాలు

**ఈ మాసపు పాట**

**మీడియా ప్రభావం**
**ఐడియాలను మార్చేస్తోంది**
**ఆధ్యాత్మిక స్పృహ కోల్పోయిన**
**మిధ్యావాదం రచ్చకెక్కింది**
**యేసూ మమ్మును రక్షించు**
**అబద్ధం నుండి ఉద్ధరించు**
**అక్రమ సంబంధాలు**
**ఆస్తిపాస్తులు కోర్టుకేసులు**
**వ్యభిచార ప్రచారంలో**
**రభస పాలైన జన జీవనం**
**యేసూ మమ్మును రక్షించు**
**అబద్ధం నుండి ఉద్ధరించు**
**పిచ్చాస్పత్రి పేషెంట్లు**
**అచ్చుపోసిన ఆంబోతులు**
**సైతాను సామంతుల రాజ్యం**
**వ్యసనాల గని అసభ్య సమాజం**
**యేసూ మమ్మును రక్షించు**
**అబద్ధం నుండి ఉద్ధరించు**

మారిన జీవితాలు

# ప్రభువు చేయగలడు

సోదరి విశాల అద్భుత సాక్ష్యం

పరిచయం :

యేసుక్రీస్తు ప్రభుని శ్రేష్టమైన నామంలో మీఅందరికీ వందనములు. నాపేరు నామ ఏసుదాసు నాభార్య పేరు విశాల మాకు ఇద్దరు కుమారులు. తిమోతి, ప్రేమ్. గత సంవత్సర ములో దేవుడు మాకుటుంబములో చేసిన అద్భుత కార్యమును మీతో పంచుకొనే అవకాశమును ఇచ్చిన దేవునికి వందనములు మేము నెల్లూరు ఇ.జి.ఎఫ్.కు చెందిన వారము. ప్రతిక్షణం ఏం జరుగుతుందో అనే టెన్షన్‌తో 35 దినాల హాస్పటల్ అనుభవాన్ని మీ అందరితో పంచుకొని మా సమర్థుడైన మరియు చాలిన దేవుని మహిమ పరచాలని మా ఆశ.

## HE IS ABLE ఆయన సమర్థుడు

అది ఏప్రియల్ 20, 2006. మలేరియా జ్వరంతో, తీవ్రమైన కడుపునొప్పితో నెల్లూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నా భార్య విశాలను జాయిన్ చేశాము. పిదప డాక్టర్స్ వైద్య పరీక్షలు చేసి కామెర్ల వ్యాధి అని నిర్ధారించారు. మూడవరోజు అనగా 23 ఏప్రియల్ యూరిన్ బంద్ అయి వళ్ళంతా ఉబ్బటం ప్రారంభమైంది. సాయంత్రానికి 106° ల జ్వరం వచ్చింది. I.C.U. లో ఉంచారు. వళ్ళంతా ఐస్‌తో తడిపారు. 7 గం॥ల సమయంలో హాస్పటల్ చీఫ్ నన్ను తన గదిలోనికి పిలిచి ఈమె సెప్టిసిమియాతో సీరియస్ కండీషన్‌లో ఉంది 5 గంటలలోపు విజయవాడ నాగార్జున హాస్పటల్‌కు తీసికొని వెళ్ళమన్నారు. మాకు ఇద్దరు పిల్లలు తిమోతి (4) ప్రేమ్ 10 నెలలు వారిని విడిచిపెట్టి విజయవాడకు బయలుదేరాం అంబులెన్స్‌లో అప్పటికే చాల ఆయాసపడుతూ ఒక ప్రక్క పిల్లల కొరకు ఏడుస్తూ వుంది నాభార్య. అంబులెన్స్‌లో పెట్టిన సెలైన్ మధ్యలోనే ఆగిపోయింది. విజయవాడకు ఇంకొక 40 కి.మీ. దూరంలో ఉండగా ప్రక్కన కూర్చొని ఉన్న నాతో దేవుడు మాట్లాడుతూ వున్నాడు. "నా కుమారుడా నువ్వు నావైపు చూడు నేనే స్వస్థపరిచేవాడను. పేషెంట్ వైపుకు గాని పరిస్థితులవైపు గాని చూడవద్దు." ఉబ్బిపోయివున్న తన పొట్టమీద మూడుసార్లు సిలువ గుర్తు వేశాను. ఇలా ప్రార్థించాను. "ప్రభువా ఏది ఏమైనా మీ మాట నేను నమ్ముతాను మీకొరకు మేము సాక్షులముగా వుంటాను." వెంటనే రెండురోజుల నుండి బంద్ ఆయిన యూరిన్, మోషన్ అంతా బయటికి వచ్చేశాయి. అప్పుడు కొంచెం కళ్ళు తెరచింది. ఇలా మాట్లాడింది మనం నమ్మిన దేవుడు గొప్పవాడు నాకు ఏమీకాదు. దేవుడు నన్ను బాగుచేస్తాడు అనే నమ్మకం నాకు వుంది అన్నాది. రాత్రి 1.30 ని॥ ఆసుపత్రికి చేరుకున్నాము. వెంటనే వైద్య పరీక్షలు చేసి 24 గంటలు గడిస్తేనే గాని ఏమి చెప్పలేమని డాక్టర్స్ చెప్పారు. అప్పటికే ఊపిరితిత్తులు కిడ్నీ, లివర్, మరియు బ్రెయిన్‌కి కూడి ఇన్‌ఫెక్షన్ సోకిందని 90% బ్రతకటం కష్టం అని 5 గురు వైద్యులు చెప్పారు. నిస్సహాయ స్థితిలో I.C.U. ముందు కూర్చుని ఏడుస్తున్న నాకు. ఒక స్వరం వినిపించింది. "నాకుమారుడా నావైపు చూడు నన్ను నమ్ము నేను విమ్మును విడువను" మరలా నాలో కొంత ధైర్యం వచ్చింది. అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నా అసలైన వ్యాధిని నిర్ధారించ లేకపోయారు. మూడు దినాలు గడిచిన తరువాత మెంటల్ షాక్ వచ్చింది. మూడు దినములు రాత్రింబగళ్లు 24 గంటలు గట్టిగా అరుస్తూ హల్లెలూయ స్తోత్రం అంటూనే గడిపింది ఏవ్వరినీ గుర్తు పట్టలేని స్థితిలో తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి అనగా హాస్పటల్ చీఫ్ మొదలుకొని వార్డ్‌బాయ్ వరకు అందరితో ఒకటే మాట నీవు ఏసుప్రభువుని నమ్ముకోలేకపోతే నరకానికి వెళతావు అని అరుస్తు గడిపింది. అప్పటికి దేవుడు తన స్వరాన్ని వినిస్తూ "నావైపే చూడు" అంటూ నన్ను బలపరుస్తూ వున్నాడు. తరువాత కిడ్నీస్ ఫంక్షనింగ్ తగ్గిపోయి యూరిన్ అంతా పొట్టలో చేరటం ప్రారంభమైంది. అదే సమయంలో I.C.U. డ్యూటి డాక్టర్‌గా డా॥ ప్రీతి D/o జయనేంద్ర కుమార్ ఆమె విజయవాడ గ్రాడ్యుయేట్స్. నాకు పరిచయం చేయటం ద్వారా నాకు చాలా ధైర్యం వచ్చింది. ఆమె ఎప్పటికప్పుడు నాతో మాట్లాడుతూ కండీషన్ తెలిచేస్తూ వుండేవాడు. అప్పటికి రూ. 1,50,000/- వరకు ఖర్చు అయింది. కాని వ్యాధి బయటపడులేదు ఆఖరు పరీక్ష C.T స్కాన్ తీయగా అప్పుడు "లివర్ ఆబ్సిస్" అనగా లివర్‌లో 20 cms పరిమాణములో పసతో కూడి గడ్డ అని నిర్ధారించారు. అది మే నెల 2వ తేది, గ్యాస్ట్రో ఎంట్రాలజి సర్జన్ నన్ను తనగదిలోకి పిలిచి అర్జంట్‌గా ఆపరేషన్ చేయాలని చేసినా 99% బ్రతకటం అసాధ్యమని చెప్పి నాతో సంతకం తీసికొన్నారు. అప్పుడు కూడా దేవుని యొక్క స్వరాన్ని వింటూ వున్నాను. ఆ 1% శాతాన్ని 100%గా మార్చగల శక్తి నాకుందని నాకు అసాధ్యమైనది ఏదైనా వున్నాదా అని దేవుడు నన్ను బలపరచాడు. ఆ సమయంలో నేను గదిలోనికి వెళ్ళి కన్నీరు కారుస్తూ దేవుని బ్రతిమాలుకున్నాను. ఆ సమయంలో దేవుని జవాబు. కీర్తనలు 31:24 "మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా ఉండుడి."

సాయంత్రం 6గంటలకు ఆపరేషన్ ప్రారంభించుట 15 నిమిషాల ముందు చీరాల లో సోదరులు దేవసహాయం గారికి తెలిసిన డా॥ హరిహరనాథ్ గారు ఫోన్ చేసి ఓపెన్ సర్జరికి వెళ్ళేముందు లాపరోస్కోపిక్ సర్జరి ఎందుకు చేయకూడదు అని సలహా ఇవ్వగా వారి సలహా మేరకు లాపరోస్కోపిక్ సర్జరీ చేసి లివర్‌లో నుండి 700 ml పస మరియు కడుపులో నుండి 2lts వేస్ట్ వాటర్‌ను తీసివేసిరి. తరువాత 48 గంటలు వెంటిలేషన్ (ఆక్సిజన్ రూమ్)లో ఉంచాలని 48 గంటల తరువాత గాని ఏమి చెప్పలేమని చెప్పిన పిదప మరియొక 48 గంటలు నాయొక్క విశ్వాస పరీక్షకు గడుపు పొడిగించబడింది.


వెంటిలేషన్ రూమ్‌లోనుండి దేవుడు క్షేమముగా I.C.U. లోనికి తీసికువచ్చాడు అప్పటికి 15 దినాలు గడిచినవి అప్పటికి 2 లక్షల వరకు ఖర్చు అయినది. 15 తేది మే నెల I.C.U. నుండి క్షేమముగా బయటకు రావటానికి దేవుడు కృపనిచ్చారు. తరువాత స్పెషల్ రూమ్‌కి మార్చారు అప్పటికి తన బరువు 27 కేజీలు అస్థిపంజరానికి చర్మం అతికించిన రూపంతో ఉంది. వారం దినాలు ట్యూబ్ ద్వారానే ఆహారం (లిక్విడ్స్) అందించారు. మే 20 తేది తన పుట్టిన దినాన్ని హాస్పటల్ స్టాఫ్ మధ్య జరుపుకోవటానికి దేవుడు ఎంతో కృపనిచ్చాడు. నిరాశ నిస్పృహలో ఉన్నమాకు సహో దేవ సహాయంగారు వారి కుటుంబము మరియు వారి బృందము ఎంతగానో ఆదరించి, బలపరచారు. పలుమార్లు పరామర్శించి ప్రార్థించిన బృందానికి వీరందరికి మే మెంతో కృతజ్ఞులం.

మావలె నిరాశలో ఉన్నవారికి మాయొక్క సాక్ష్యం ద్వారా దేవుడు బలపరచాలని మా కోరిక ఈ 35 దినాల అనుభవాలలో దేవుడు ఎప్పుడూ చేయ్యి విడువలేదు. ఎడబాయలేదు. అనుక్షణం ే టెన్షన్ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో దేవునిపై ఆధారపడడం తప్ప మాకు వేరె దారిలేదు దేవుడు ఈ కార్యం చేయకపోతే మేము ఎన్ని ప్రయత్నాలు చేసినా వ్యర్థమే. కావున దేవుడే ఘనతకు అర్హుడు.

# చీరాల ఓడరేవు సభల దృశ్యాలు




వాక్యాన్నందిస్తోన్న ఆచార్య ఆరార్కే గారు, డా॥ దేవసహాయం గారు - సభల వేదికపై పాస్టర్ క్లైమెంత్ గారు, డా॥ చిక్కాల గారు, డా॥ రేమండ్, సోదరులు ఎఫ్రాయిము, ప్రార్దన చేస్తున్న బ్రదర్ జాన్‌గారు (డా॥ దేవ గారి తమ్ముడు)



శ్రీమతి గ్రేస్ విజయగారి పుస్తకాన్ని ప్రార్దించి, ఆవిష్కరిస్తున్న చీరాల బేర్ హాస్పటల్ అధినేత డా॥ ఫ్రెడ్రిక్ చిక్కాల గారు, దేవసహాయం గారు, పాట పాడుతున్న ఏంజల్ జాయ్ సూసన్, రెవ. ప్రభుదాస్ (అమెరికా) దంపతులకు సన్మానము



మహాసభలకు హాజరయిన ప్రజలలో కొంత బాగము



దైవసేవకుల సదస్సుకు హాజరయిన వారితో దైవజనులు ఆచార్య ఆరార్కే, డా॥ దేవసహాయం దండల



లిటిల్ ఏంజల్ హోంలోని 43 మంది పిల్లలకు నూతన వస్త్రాలు ప్రభువనుగ్రహించారు



పిల్లలకు బట్టలు ఇస్తోన్న డా॥ దేవసహాయం గారు, అరుణోదయం సంస్థల అధినేత శ్రీ యస్వీ శేషగిరి రావు గారు, శ్రీమతి నాగమణిగారు వారి మనమడు, మనుమరాలు కుమారుడు రమణమూర్తి గారు



శ్రీమతి కృపాదేవసహాయం — శ్రీమతి దీనమ్మగారు — ఏంజల్ జాయ్ సూసన్ — సోదరులు దేవానంద్ గారు



శ్రీమతి పద్మావతి గారు — సోదరులు ఎఫ్రాయిం గారు — డా॥ దేవ దంపతులతో లిటిల్ ఏంజల్స్ హోంలోని సిబ్బంది.



# బోయజు

బ్రదర్. కె. పరమానందం

రూతు గ్రంధము న్యాయాధిపతులు ఏలిన దినములతో వ్రాయబడినది. ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు. ఇశ్రాయేలీయులతో తిరుగుబాటు – విగ్రహారాధన, అవిధేయత ప్రబలిన దినములలో వ్రాయబడిన అద్భుత విమోచనా సందేశముతో కూడిన కథ. ఆ దినములలో కరువు ఆ దేశమంతయు వ్యాపించినది బెత్లెహేమువారు భూములున్నను కరువుతో బాధపడ్డారు.

కరువు తప్పించుకొనుటకు ఎలిమెలెకు తన భార్య యిరువురు కుమారులతో రొట్టెల యిల్లయిన 'బెత్లెహేమును' విడిచి మోయాబు దేశము వెళ్ళారు. అచ్చట యిరువురు కుమారులకు మోయాబు స్త్రీలగు ఓర్పా, రూతులను వివాహము చేసిరి. హఠాత్తుగా ఎలిమెలెకు మరణించాడు. పది సంవత్సరాలు గడిచాయి. ఇద్దరు కుమారులు కూడా మరణించారు. దేవుడు బెత్లెహేమును కనికరించి మరలా పంట యిచ్చియున్నాడని నయోమి విని బయలు దేరి, తన యిద్దరు కోడళ్ళకు చెప్పింది. ఓర్పా ముద్దుపెట్టుకొని అత్తను విడిచి వెళ్ళినది. రూతు అత్తను హత్తుకొని వచ్చినది.

ఇందు బోయజు విమోచకుడైన క్రీస్తుయేసుకు పోలికగా యున్నాడు. మన సమీప బంధువు. మరియు మనలను విడిపించు వాడైన క్రీస్తు ప్రభువుకు పోలిక.

తిరిగి బెత్లెహేమునకు వచ్చిన నయోమి, రూతు కొరకు ఎలిమెలెకు యొక్క పొలమును విడిపించి ఆ పొలము నయోమి రూతుకు చెందునట్లు, సమీప బంధువు నిర్వహించ వలసిన షరతులు లేవికాండము 25వ అధ్యాయములో వ్రాయబడినవి.

షరతులు :-

1. విమోచించుటకు సమీపబంధువు పొలము విడిపించునప్పుడు స్వాస్థ్యముతోపాటు దాని హక్కుదారులను విడిపించవలెను. (లేవి. 25:48) గలతి 4:4,5. కాలము పరిపూర్ణ మైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి మనము స్వీకృత పుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. బోయజు క్రీస్తు ప్రభువువలె వారి బంధువు పొలము విడిపించాడు.

2, విడిపించు వ్యక్తి బంధువైయుండవలెను. వాని పినతండ్రియేగాని పినతండ్రి కుమారుడేగాని, వానివంశములో వాని రక్తసంబంధియే గాని వాని విడిపించవచ్చును (లేవి. 25:49)

మన సృష్టికర్త యైన దేవుడు మనలను ప్రేమించి తన కుమారుడైన క్రీస్తు ప్రభువు ద్వారా మనలను విమోచించెను. లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను. సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేవబడెను (1.కొరింధి15:3,4)పవిత్రుడు, నిర్దోషియు, నిష్కల్మషుడును పాపులలో చేరక ప్రత్యేక ముగా ఉన్నవాడును, ఆకాశమండలముల కంటె మిక్కిలి హెచ్చయినవాడు (హెబ్రి 7:26) అయినప్పటికిని ఆ గొప్పదేవుడు మనుష్యులను ప్రేమించి దాసుని స్వరూపమును ధరించు కొని, తన్నుతాను రిక్తునిగా చేసికొని తగ్గించు కొనెను. (ఫిలిప్పి 2:7),

3. పొలము విడిపించువాడు శక్తిగల వాడుగా యుండాలి. ధర్మశాస్త్ర ప్రకారము విడిపించువాడు, గతించిపోయిన వారి భార్య(రూతు)ను పెండ్లి చేసికొని సంతానము పొందవలెను. మొదటివాడు తాను, నష్టపడుదునని భయపడి నా స్వాస్థ్యము పోగొట్టు కొందునేమో, నేను దాని విడిపింపను అన్నాడు. (రూతు 4:5)

మొదటి వానివలె ధర్మశాస్త్రము మనలను విడిపించుటకు బలహీన మాయెను. అందువలన క్రీస్తు మనలను విడిపించెను. వారి విమోచకుడు బలవంతుడు. సైన్యముల కధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు (యిర్మియా 50:34)

యిక్కడ మన గొప్ప బంధువు, విమోచకుడు యీ విధముగా సెలవిచ్చు చున్నాడు నేను గొర్రెలకు మంచి కాపరిని, మంచికాపరి గొర్రెలకొరకు తన ప్రాణము పెట్టును (యోహాను 10:11) మరియు ఎవడును నా ప్రాణము తీసికొనడు, నా అంతట నేనే దాని పెట్టుచున్నాను, దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు. (యోహాను 10:18) కాన మన విమోచకుడగు క్రీస్తు ప్రభువు గొప్ప శక్తిగల వాడు.

4. సమీపబంధువు విడిపించువాడు సంపూర్ణముగా పూర్తి వెల చెల్లింపవలెను. దానిని అమ్మినది మొదలుకొని గడచిన సంవత్సరములు లెక్కించి యెవరికి దానిని అమ్మెనో వారికి ఆ శేషము మరల యిచ్చి తన స్వాస్థ్యమును పొందును (లేవి. 25:27) అనగా పొలము విడిపించుటకు కొరత లేకుండా పూర్తిగా చెల్లించుట.

క్రీస్తు మనలను ఒక్కసారే పూర్తిగా విడిపించెను. పితృపారంపర్యమైన మీ వ్యర్ధప్రవర్తనను విడిచిపెట్టు నట్లుగా వెండిబంగారములవంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడ లేదు గాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తురక్తముచేత, విమోచింప బడితిరి. (1 పేతురు 1:18,19).

ఎలిమెలెకు నయోమి కుటుంబము వలె దేవుని చిత్తమెరుగక నీ సొంత తలంపుతో చేసి నష్టపడితివా పశ్చాత్తాపపడి క్షమాపణ పొందుము.

రూతువలె విశ్వాసముతో మోయాబు

(లోకము)ను విడిచి విశ్వాసముతో నిజ దేవుని యొద్దకు వచ్చి తీర్మానము చేసుకొన్నావా?. ఆశీర్వాదము పొందుతావు (రూతు 1:16, 17)

రూతు క్రీస్తు ప్రభువు వంశావళిలో చేర్చబడినది. ప్రభువు వెనుకబడిన నీ కొరకు లోకము విడువని వారికొరకు రక్షణ పొందుట సిలువలో మరణించి మనపాపశిక్ష భరించి రక్తము ద్వారా విమోచన సిద్ధపరచి యున్నాడు. నేడే రక్షణ దినము రేపు నీదికాదు. రక్షణ పొందుము, ఆనందించుము, ప్రభువు నిన్ను దీవించును గాక!

**విమోచన :-** కీర్తన 49:9 వారి ప్రాణ విమోచనధనము బహు గొప్పది. అది ఎన్నటికిని తీరక అట్లుండవలసినది. మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి (1 పేతురు 2:24) అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కలంకమును గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తము చేత విమోచింప బడితిరి. (1 పేతురు 1:19) ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను. (2కొరింథి 5:21) ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల (యోహాను 1:29)

రూతు తన అత్తను ఆమె సేవించే నిజదేవుని వెంబడించుటకు తీర్మానించుకొన్నందున ధన్యురాలయింది. ప్రభువైన యేసుక్రీస్తు వంశావళిలో అమె పేరు కూడా చేర్చబడింది. నీవు కూడా ఈ తీర్మానము చేస్తే నీతిమంతుల పట్టీలో నీపేరు వ్రాయబడుతుంది. దైవాశీస్సులు!

## ఫిబ్రవరి నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా వ్రాసిన వారిపేర్లు

శ్రీమతి. బి. ఆనిమేరి, శ్రీమతి. కె. విమల–హైదరాబాద్, శ్రీమతి. హెచ్. సరళమ్మ–గిద్దలూరు, శ్రీమతి. బి. కెంపురత్నకుమారి, శ్రీమతికె. కనకమ్మ–హన్మకొండ, జంపా కోమలాదేవి–విజయవాడ, శ్రీమతి. డి. డి. డి. ఏ. మణి –విశాఖ, బి. మాధవి అశోక్–పర్చాల, ఆలూరి నవమ్మ, కె. ఏ. మేరమ్మ–పొదిలి, యస్. జాషువా మాథ్యూస్– ఒంగోలు, శ్రీమతి. ప్రభావతి ఇశ్రాయేలు, శ్రీమతి. సునందాయేసుపాదం–మదనపల్లి, వై. ఎస్తేరమ్మ, మణిక్యమ్మ కె. శెశీల్యా–కంచికచర్ల, ఏ. యస్. ప్రభావతి –గుంతకల్, శ్రీమతి. హెచ్. ఫ్లొరెన్సమ్మ–చినదోర్నాల, వి. ఫ్లొరెన్స్–దొండపాడు, యి. దీనమ్మ, కె. మేరిజ్ఞానాబాయి–ఖమ్మం, శ్రీమతి. టి. దీనమ్మక్రిష్టఫర్ –వరంగల్, యస్. దేవమణి–ఎమ్మిగనూర్, జి. పాల్–కలసపాడు, బి. రెజీనా–నెల్లూరు, జి. హేమలత–రాజంపేట, జె. పుష్పమ్మమైఖేల్–కడప, యి. మిరియాం దేవసహాయం–విజయనగరం,

యెడతెగక ప్రార్ధన చేయుడి. *1 థెస్స 5:16*

## ప్రార్ధన వేదిక

**1. వి. రాహుల్‌కుమార్ – గుంటూరు**
ఉద్యోగం కోసం

**2. ప్రిస్కిల్ల – ప॥గో॥జిల్లా**
ఆర్థిక సమస్యల నుండి విడుదలకోసం

**3. కె. మేరిసుజాత – ఏలూరు**
కుమార్తె వివాహం కోసం

**4. శ్రీమతి సరళ – మెదక్**
ఆరోగ్యం కోసం

**5. ఎ. శాంతకుమారి – చిత్తూరు**
ఇంటి నిర్మాణం కోసం

**6. ఆర్. రాజామోహన్‌రావు– వరంగల్**
ఆరోగ్యం కోసం

**7. బి. విజయలక్ష్మి – గుంటూరు**
పిల్లల చదువుల కోసం

**8. బి.మేరి కమల, విశాఖపట్నం**
నా ఆరోగ్యం,కోర్టుకేసుల తీర్పుకోసం

**9. యం. హిమబిందు – విజయవాడ**
సోదరి వివాహం కోసం

**10. కె. సుశీల – హైదరాబాద్**
నా ఆరోగ్యం కోసం

**11. బి. పద్మ – రాజమండ్రి**
మా నాన్నగారి రక్షణ కోసం

**12. యం.జెస్సీ, తణుకు,**
యింటినిర్మాణం,బాబుచదువుకోసం

13. **పి.మేరి, కర్నూలు,**
నాఆరోగ్యం,కుమార్తె గృహనిర్మాణంకోసం

**14. కె.ప్రేమ రూత్, గుంటూరు,**
గవర్నమెంట్ ఉద్యోగం,వివాహంకోసం,

**15. శ్రీమతి.సామ్రాజ్యం,విజయవాడ**
వృద్ధాప్యంలో ఆరోగ్యం కోసం

**16. డా॥గ్రేస్‌వత్సలగారు,విజయవాడ**
కుమారుల ఎంసెట్ పరిక్షలకోసం,

**17. బి.మేరి,విశాఖపట్నం**
కుమార్తెల చదువు,కుటుంబంకోసం,

**18. కె.జెకర్యా,విశాఖపట్నం**
ఆర్థికయిబ్బందులు తొలగునట్లు

**19. ఎ. జోసఫ్ కుమార్ – కడప**
తల్లి ఆరోగ్యం కోసం

***20.* యం.ప్రమీలా ప్రేమకుమారి–తిరుపతి**
కుటుంబ ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం

***21.* కె.ఫణిరాజు, తూ॥గో.జిల్లా**
వృద్ధదంపతులమైన మాకోసం,

***22.* పెనుమాక కమలమ్మ–బుడంపాడు**
కుటుంబం కోసం

**23. జి.ఆశీర్వాదం–నెల్లూరు**
మనవడి పరీక్షలు,చిన్నకుమారుని ఉద్యోగం

**24. పి.కృష్టారావు–గుంటూరు**
కుమారుల ఇంటర్‌పరీక్షలకోసం

**25. యం.యెషయా–కర్నూలు**
తమ్ముడు,చెల్లి వ్రాయబోయేపరీక్షలకోసం

**26. మాచవరపు సత్యనారాయణ–పెదపూడి**
కుటుంబ ఆధ్యాత్మిక ఎదుగుదలకోసం

**27. వై.మరియమ్మ–విజయవాడ**
నాభర్త తాగుడువిముక్తి,మారుమనస్సుకోసం

**28. సి.హెచ్.భాగ్యవతి–విజయనగరం**
కుమార్తె ఆరోగ్యం,పరీక్షలకోసం

**29. జి.ఆశోక్‌కుమార్–ధవళేశ్వరం**
ఉద్యోగం,వివాహంకోసం

**30. డి.సామ్యుల్–చిత్తూరు**
సుకుమార్ ఉద్యోగం,వివాహంకోసం

మహిళ స్పందన

# ప్రవర్తన

# CHARACTER



ప్రవర్తన అనగా నడువడిక లేక మనం జీవించే జీవిత విధానమే ప్రవర్తన లేక నడత అంటారు. ఒకని నడత యెహోవాచేతనే స్థిరపరచబడును. వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును. కీర్త 37:23.సామె 19:16 లో ఆజ్ఞను గైకొనువాడు తన్నుకాపాడుకొనువాడు. తన ప్రవర్తన విషయమై అజాగ్రత్తగా నుండువాడు చచ్చును. అదే పాపానికి వచ్చే జీతం మరణం లేక శిక్ష నరకాగ్ని రోమ 6:23.

దేవుడు చూచి ఆనందించే ప్రవర్తన. దేవుని కిష్టులుగ వుండాలంటే ప్రవర్తనే, నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము. ప్రసంగి 5:1. మన ప్రవర్తన అంతటిపై ఆయన అధికారమునకు ఒప్పుకొని జీవించాలి. యాకో 1:23లో ఎవడైనను వాక్యము వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే వాడు అద్దంలో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియుండును, వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టి వాడో వెంటనే మరచిపోవును గదా!

మరి ప్రియమైన పాఠకులారా! ప్రవర్తన విషయమై జాగ్రత్తగా ఉన్నామా? మీ ప్రవర్తన ఎలాగున్నది? మనలను మనమె ప్రశ్నించుకొని సరిదిద్దుకోవాలి. 2 కొరింధి 13:5లో మీరు విశ్వాసము గలవారైయున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొనుడి. మిమ్మును మీరే పరిక్షించుకొనుడి. మీరు భ్రష్టులు కాని యెడల యేసుక్రీస్తు మీతో నున్నాడని మిమ్మును గూర్చి మీరెరుగరా? గనుక ప్రతి దేవుని బిడ్డ పరీక్షించుకోవాలి.

మరి రూతు విషయములోనైతే బోయజు, నా కుమారీ! యెహోవాచేత నీవు దీవెన నొందిన దానవు. కొద్దివారినేగాని, గొప్పవారినే గాని యౌవనస్తులను నీవు వెంబడింపక యుండుట వలన, నీ మునుపటి సత్ ప్రవర్తన కంటే వెనుకటి సత్ ప్రవర్తన మరి ఎక్కువైనది. రూతు 3.10. అని మెచ్చుకొంటున్నాడు. నీవు యోగ్యురాలవంటున్నాడు. బోయజు మన దేవాది దేవుడైన యేసుక్రీస్తుకు సాదృశ్యం. ఆమె ఎంత ధన్యురాలు. ఇందును బట్టి ప్రవర్తనను జాగ్రత్తగా క్రమపరచుకోవాలి. అది దేవుని కిష్టమైనది, ఇంపైన సువాసనగలది. యధార్ధముగ ప్రవర్తించువారు ఆయన కిష్టులు. 1 సము. 16:17లో మనుష్యులు పైవేషము లక్ష్యపెట్టుదురు గాని దేవుడు లక్ష్యపెట్టేది హృదయం. మరి మనలను దేవుడు మెచ్చుకొంటున్నాడా? ప్రభువు మెచ్చుకొనువారె యోగ్యులు.

యిర్మీ 17:9,10 ఒకని ప్రవర్తనను బట్టి వాని క్రియల ఫలము చొప్పున ప్రతీకారము చేయుటకు యెహోవా అనునేను హృదయమును పరిశోధించువాడను. అంతరింద్రియములను పరీక్షించువాడను. అంటున్నాడు దేవుడు. గనుక దేవుని శిక్షకు లోనుగాకుండా జాగ్రత్తగ జీవించాలి. ప్రవర్తించాలి. చూచేది దేవాది దేవుడే. పరిశుద్ధాత్మ దేవుడు నీలో వుంటే నీ ప్రవర్తన సరిగా వుంటుంది. వాక్యానికి లోబడతావు. అప్పుడు ఎలా జీవించాలో ఎలా ప్రవర్తించాలో, ఎలా నడవాలో తెల్పుతాడు పరిశుద్ధాత్మ దేవుడు.

లూకా 11.28 దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులు. అలాంటి వారికే శిక్షావిధి వుండదు. రోమా 8:1, సామె 16:7 ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహోవానికి మిత్రులుగా చేయును. దేవునికి ప్రీతిపాత్రులుగా జీవించినట్లైన శత్రువులే మిత్రులౌతారు. 2 కొరింధి 5:17 ఎవడైన క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి, నూతన వ్యక్తిగా మారిపోవాలి. పాతబుద్ధులు, పాత ఆచారాలు పాత అలవాట్లు పాప జీవితమంత, పాత రోత జీవితం మారాలి. హృదయం శుభ్రం కావాలి, నేను పరిశుద్ధుడను మీరును పరిశుద్ధులైయుండండి. లేవి 11:45 అను దేవుని మాటకు లోబడాలి, ఈ లోక మర్యాదను అనుసరింపకూడదు ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మనస్సుమారి నూతనమగుట వలన రూపాంతరము పొందాలి. రోమ 12:2 వ్రాయబడినరీతిగ పాత స్వభావం పోయి నూతన స్వభావము, రావాలి. పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవయాగముగ మన శరీరాలను ప్రభువునకు సమర్పించుకోవాలి. ఇట్టి సేవ దేవుని కిష్టమైనది. పైకి భక్తిగలవారివలె యుండి దాని శక్తిని ఆశ్రయించక పోతే వ్యర్థమె. 2 3:5, హెబ్రి 4:12,13; కీర్తన 149:9 ఇలాంటి ప్రవర్తన గలవారిని దేవుడు ఘనపరుస్తాడు, హెచ్చించి, ఆశీర్వదించి దీవిస్తాడు.

హెబ్రీ 12:16లో ఒక పూట కూటి కొరకు తన జేష్టత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను, వ్యభిచారియైనను వుండునేమో అని జాగ్రత్తగ చూచుకొనుమని హెచ్చరిక. ఇక్కడ ఏశావు భ్రష్టుడు, మరణానికి లోనైనవాడు. వీరిద్దరి ప్రవర్తన సరియైనది కానందున దైవోగ్రతకు లోనయ్యారు. ఎంత భయంకరం. కయీను దుష్టుడు, ఏశావు భ్రష్టుడు.

ప్రియమైన వారలారా! మన ప్రభువును, రక్షకుడును, సర్వాధికారియైన దేవాది దేవుడు రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు అందరికంటే శ్రేష్టుడు, అతి శ్రేష్టుడు, అందరికంటే శ్రేష్టుడు మన కందరికి తానే ప్రభువు- అని పాట పాడుతాం హెబ్రి 1:3 చదవండి. అలాంటి సృష్టికర్తయైన దేవుడు సర్వలోక పాప పరిహారార్ధమై దివినుండి భువికరుదెంచి నేను సాత్వీకుడను, దీనమనస్సు గలవాడను, మీ మీద నా కాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి. మత్త 11:29 అంటున్నాడు. ఆ పరమతండ్రి తగ్గింపు, దీనత్వం, దయ, కనికరం, సాత్వీకం, కృప, కరుణ ప్రేమగల దేవుడు. మహాఘనుడు, మహోన్నతుడు అని యెష 57:15లో ఎంత తగ్గింపు ఎంత విధేయత మనకు మాదిరిగ ఉండిపోయాడు. వినయంగల వారిలో ఉంటాడు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామా? ఇట్టి

సత్ప్రవర్తన జీవితశైలిగల్గి యుండాలి. హబ 3:2 నిన్నుగూర్చిన వార్త విని నేను భయపడుచున్నాను. దేవునియందు భయభక్తులు గల్గి యుండాలి. పరిశుద్ధత లేకుండా ప్రభువును చూడలేం. హెబ్రి 12:4 యేసయ్య రక్తంలో కడుగబడిన వారికి రక్షణ లేనివారికి శిక్ష.

గమనించండి ప్రియమైన వారలారా! గురిలేని బ్రతుకు గమ్యం చేర్చదు బుద్ధిలేని కన్యకల తీరు అదే అంతాబాగున్నాయనే వారి ధీమా, నిశ్చింత వారిలో పరిశుద్ధాత్మ లేదు. ప్రభువు కేక వినబడగనే లేచి వెలిగించారు, కాని మా దివిటీలు ఆరిపోతున్నాయి. మాకు కొంచెము నూనె ఇవ్వండి, చూచారా! సంఘాలలో కొందరీలాగున్నారు వారే కాదు సంఘకాపరులు కూడ వారి బిడ్డలతో కలిసి టి.వి.ల ముందు కూర్చోవడం, ఆహా! ఎంత ఘోరం, వారి బ్రతుకు వ్యర్థమై వెలుపట ఆఘోరించ వలసి వచ్చింది. ఎంత భయంకరం. పరిశుద్ధాత్మ దేవుడు ప్రవర్తనను చక్కపెట్టేవాడు. దేవుని ఆత్మచే ఎందరు నడిపింపబడుదురో వారే దేవుని కుమారులు రోమ 8:14 పరిశుద్ధాత్మకు లోబడాలి. దేవుడు దహించు అగ్ని. పరిశుద్ధాత్మ నడిపింపు నీలో ఉండాలంటే ఎక్కువగా వాక్యపఠన, ప్రార్థనా జీవితం నీలోవుండాలి. ప్రభువే తండ్రితో ప్రార్థనా జీవితంలో గడిపి మనకు మాదిరైనారు. ప్రార్థనే మన ఊపిరై యుండాలి.

2007 సంవత్సరమంతా అధికమైన సత్ప్రవర్తన గలవారమై ప్రభువుకు మహిమ కరంగా జీవిస్తు సిద్ధపడుదము గాక! దేవునికి స్తోత్రం – హల్లెలూయ.

ఇంగ్లీషులో ఒక సామెత


" If wealth is lost
Nothing is lost
If Health is lost
Something is lost
If chareetar is lost
Everything is **LOST**"


## FAITH BAPTIST BIBLE COLLEGE

Peechinamughal Road, P.O. Iringole – 683 548, Ernakulam Dist., Kerala.
Phone : 0484 - 2203834, 2525994 e-mail: sammolly @ satyam. net.in
Invites application from believers for the follwing theological training:

| COURSE | DURATION | QUALIFICATION |
|---|---|---|
| Bachelor of Theology | 4 years | SSLC Pass |
| Bechelor of Religious Education | 4 years | SSLC Pass |
| Bachelor of Ministry | 4 years | SSLC Pass |
| Bachelor of Divinity | 2-3 years | B.Th, B.A. or equivalent |
| Bachelor of Religious Education | 2-3 years | B.R.E. B.A. or equivalent |
| Bachelor of Ministry | 2 years | B.Th, B.R.E. B.A. equivalent |

New students must arrive by June 1st, 2007. ◂ Six -story building hostel for men, women ◂ A large library 1) Qualified teaching staff ◂ Excellent spritual atmosphere Computers, Bible softwares, 110 Journals, ete. Current enrollment 230 from 15 states ◂ Last date for application May 1st, 2007. ◂ Send Rs. 30/- by M.O. for application forms to the Registrar, Faith Bible College.


### 75 పాఠము - కడపటి తీర్పు

*(ఈ పాఠములో మొత్తం నాలుగు అంశాలున్నాయి.*

***(1) సైతాను ద్వారా జరిగెడి చివరి తిరుగుబాటు. ప్రకటన 20:7-10***

***(2)ఆకాశమును భూమియు గతించి పోవుట***

***(3) ధవళమైన మహా సింహాసనము ఎదుట జరిగెడు చివరి తీర్పు***

***(4) అంతిమ తీర్పు మరియు తీర్పు నొందినవారి అంతిమ గమ్యము.***

*(ఈ పాఠము ఉపోద్ఘాతము గత సంచికలో చదివాము. ఈ సంచికలో మొదటి అంశమునుండి ప్రచురిస్తున్నాము. ఈ విషయాలు మీ బైబిళ్లలో గుర్తుంచుకోండి. ఈ వ్యాసాలను ధ్యానిస్తూ మీ వ్యక్తిగత బైబిలు నోట్సు ఒకటి సిద్ధ పరచుకోండి – ఎడిటర్)*

## 1. సైతాను ద్వారా జరిగెడి చివరి తిరుగుబాటు. ప్రకటన 20:7-10

1. భూమి మీద క్రీస్తు వెయ్యేండ్ల నీతిపరిపాలన ముగిసిన పిదప, ఆయన రాజ్యమును మరల తండ్రికి అప్పగించును. 1కొరిం. 15:24. అప్పుడు సైతాను పాతాళమునుండి విడిపింపబడి ఈ భూమిమీదికి మరల వచ్చుటకు వదిలివేయబడును.
2. స్వభావములోగాని తన మోసయుక్తమైన పనులకు సంబంధించిగాని సైతానులో ఎలాంటి మార్పు రాదు. వాడు మనుషులను తప్పు త్రోవ పట్టించును. భూమి నలుదిశల యందుండు జనములను, గోగు మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమైన యెరుషలేమును వాడు ముట్టడివేయును.
3. దేవుడు త్వరితగతిని తీర్పు తీర్చును.పరలోకము నుండి అగ్ని దిగివచ్చి ఈ జన సమూహములను దహించివేయును. అంతకు పూర్వము క్రీస్తు విరోధి మరియు అబద్ధ ప్రవక్త పడద్రోయబడిన అగ్ని గుండములోనికి సైతాను పడవేయబడును. ప్రకటన 19:20; 20:10. ఇచ్చట సైతానీయ త్రిత్వమందలి ముగ్గురు వ్యక్తులు ఎల్లకాలము బాధింపబడుదురు. సైతానుతో పాటు పడిపోయిన దూతల సమూహము వానిని అనుసరించిన మానవాళి, జనమునకు తీర్పు తీర్చబడినప్పుడు క్రీస్తుకు ఎడమ ప్రక్కన ఉంచబడినవారు, వీరందరు అలాగే ఆ చోట నుందురు. మత్తయి 25:41, 46; యూదా 1:6.

## 2. ఆకాశమును భూమియు గతించి పోవుట

1. మన ప్రభువు తన ఆగమనమును, అంత్యకాలమును గూర్చి మాట్లాడుచు, "ఆకాశమును భూమియు గతించును" అని చెప్పియున్నాడు. మత్తయి 24:35; మార్కు 13:31; లూకా 21:33 ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువ చేయబడినవై భద్రము చేయబడియున్నవనియు, ప్రభువు దినము వచ్చునప్పుడు ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియుదాని మీదనున్న కృత్యములును కాలిపోవును అని అపోస్తులుడైన పేతురు వ్రాయుచున్నాడు. 2పేతురు 3:7, 10-13.

ఆకాశమును భూమియు గతించిపోవుటను గూర్చి యెషయా ప్రవక్త వర్ణిస్తాడు యెషయా 34:4; 51:6; 24:19. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక గ్రంధకర్త కీర్తన 102:25-27లోని భాగమును ఉటంకించుచు, ఆకాశములు నశించును, అవన్నియు వస్త్రమువలె పాతగిల్లును అని చెప్పుచున్నాడు. హెబ్రీ 1:10-12. ఎట్లు "అందరి న్యాయాధిపతియైన దేవుని" స్వరము భూమిని ఆకాశమునుకంపింపజేసి నిర్మూలింపజేయునో అతడు వివరించుచున్నాడు. హెబ్రీ 12:23; 26-27

2. ధవళమైన మహా సింహాసనము మీద ఆసీనుడై యున్నవాని సముఖము నుండి భూమ్యాకాశములు పారిపోయినట్లుగా యోహాను తన దర్శనములో చూచినాడు. ప్రకటన 20:11. సృష్టింపబడిన ఇప్పటి లోకము, దానిలో నున్న సమస్తము నాశనము చేయబడి పరిసమాప్తి నొందుటను ఇది తెలియజేయును.
3. లోకమందలి పంచభూతములు లయమైపోవుట, భూమియు దాని మీద నున్న కృత్యములు కాలిపోవుట యనునది, తన సృష్టి చేసిన పాపము మరియు వారు ఆయన మీదను ఆయన కుమారుని మీదను తిరుగబాటు చేసినందుకుగాను సర్వశక్తిగల దేవుడు చేసెడి కార్యమైయున్నది. మనుష్యులు దేవుని ఎదిరించిపాపములో జీవించిన చోటు, సైతాను మనుష్యులను మోసగించుటకు చేయగలిగినదంతయు చేసి తన్ను తాను హెచ్చించుకొనిన స్థలము, సృష్టికర్తయైన ప్రభువు మరియు దేవుని కుమారుడు సిలువ వేయబడినచోటు, వెయ్యేండ్ల వరకుండిన శాంతి రాజ్యములో మనుష్యుల మీద క్రీస్తు గొప్ప దీవెనల నుంచిన ఈ భూమి యిప్పుడు కాలిపోవును. 2పేతురు 3:10. సైతాను మరియు వాని సమూహములకు నివాసమైన ఆకాశము వారి ద్వారా అపవిత్ర పర్చబడినది గనుక అది గతించిపోవును. ఎఫెసీ 6:12; ప్రకటన 12:9. మహిమగల నూతన సృష్టికొరకు దేవుడు సర్వము సిద్ధపర్చును.

## 3. ధవళమైన మహా సింహాసనము ఎదుట జరిగెడు చివరి తీర్పు

1. మృతుల పునరుత్థానము : మృతుల పునరుత్థానము మూడు విధములుగా నున్నట్లు లేఖనము తెలుపుచున్నది. అనగా ఇందులో మూడు మెట్లుగలవు. ఇకదానికి మరొక దానికి మధ్య కొంత కాలము గడిచిపోవును.

ఎ) ప్రథమ ఫలముగా యేసుక్రీస్తు పునరుత్థానమున్నది. 1కొరిం 15:20,23; అపో 2:32-33. 3:26. తన బలాతిశయము చేత దేవుడు ఆయనను లేపెను. ఎఫెసీ 1:19-20.

బి) క్రీస్తు వచ్చునప్పుడు "తనవారు" పునరుత్థానము నొందుట. 1కొరిం. 15:23. 1థెస్స 4:16-17. ఇది సాధారణముగా "మొదటి పునరుత్థానము" అని పిలువబడుచున్నది.



క్రీస్తు తన పరిశుద్ధులను తన సంఘమును తనతో కొనిపోవుటకు వచ్చునప్పుడు ఇది సంభవించును. యోహాను 5:29. అపో 24:15; దానియేలు 12:2; ప్రకటన 20:5-6.

సి) రక్షణ నొందని మృతుల పునరుత్థానము సామాన్యముగా ఇది "రెండవ పునరుత్థానము" అని పిలువబడుచున్నది. వెయ్యేండ్ల రాజ్యము తర్వాత, చివరి తీర్పుకు కొంచెము ముందుగా ఇది సంభవించును. ప్రకటన 20:5, 12,13.

2. తీర్పు నిమిత్తము సింహాసనము ఎదుట ప్రోగవుట.

ఆకాశము భూమి గతించిపోయినవి లేక తొలగించబడినవి మరియు క్రొత్త ఆకాశము క్రొత్త భూమి యింకను సృష్టింపబడలేదు. దేవుడు నిర్ణయించినట్టుగా ఈ తీర్పు అంతరిక్షములో జరుగును. "మహా ధవళ సింహాసనము" దేవత్వము, పరిశుద్ధత, ప్రభావమును గూర్చి తెలుపును.

3. యేసుక్రీస్తు న్యాయాధిపతి : తీర్పు తీర్చు సర్వాధికారమును తండ్రియైన దేవుడు కుమారునికి అప్పగించి యున్నాడు. యోహాను 5:22,27. న్యాయాధిపతిగా నుండుటకు కుమారుడు తగినవాడు ఎందుకనగా తండ్రి చిత్తమును ఆయన పరిపూర్ణముగా ఎరుగును మరియు తండ్రికి ఆయన పూర్తిగా విధేయుడగును. ఆయన మనుష్య కుమారుడు గనుక ఆయన మనుష్యుని పూర్తి ఎరుగును, గ్రహించును. ఆయన సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞాని మరియు పరిపూర్ణముగా నీతిమంతుడు గనుక ఆయన న్యాయము జరిగించును. యోహాను 5:30; అపో 17:31; 10:42; రోమా 2:5; 2తిమోతి 4:1. తండ్రి చిత్తమునకనుసరించి కుమారుడు తీర్పు తీర్చును గనుక, దేవుని తీర్పు మరియు యేసుక్రీస్తు తీర్పు ఒకటేయని మనము భావించవచ్చును.

4. తీర్పు నొందెడి వ్యక్తులు

ఎ) సైతానీయత్రిత్వమందలి ముగ్గురు వ్యక్తులు, పడిపోయిన దూతల సమూహములు మరియు దయ్యములు ఇదివరకే తీర్పునొంది నాశనమునకు అప్పగింపబడినారు. గనుక వారు ఈ తీర్పులో చేర్చబడరు. ప్రకటన 20:10, మత్తయి 25:41,46; 8:29; యూదా 1:6.

బి) సంఘమని వ్యవహరింపబడిన నీతిమంతులు మరియు శ్రమకాలములో రక్షింపబడినవారు మొదటి పునరుత్థానమందు లేపబడి క్రీస్తు న్యాయపీఠము యెదుట తీర్పునొందియున్నారు. 2కొరిం. 5:10. వారు ఈ తీర్పులోనికి రారు. పాత నిబంధన కాలమునకు చెందిన పరిశుద్ధులు ఇందులో లేరు. యోహాను 3:18, 5:24.

సి) తీర్పునొందు వారిలో సృష్టి ఆరంభము నుండి వెయ్యేళ్ళ రాజ్యము ముగిసె వరకు ఉండిన మానవాళి అంతయు ఉండును. గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు అచట ఉండిరి. సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను. మరణమును పాతాళ లోకమును వాటి వశమునున్న మృతులనప్పగించెను. వీరందరు తీర్పు నిమిత్తము సింహాసనము యెదుట ఉన్నారు. ప్రక 20:12-13. అట్టి మనుష్యుల సంఖ్య ఎంత గొప్పదై యుండునో గదా!

5. తీర్పుకు ఆధారము : గ్రంథములు విప్పబడుననియు, ఆ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పునొందుదురని ఈ వాక్యము చెప్పుచున్నది. ప్రకటన 20:12. తీర్పుకు సంబంధించిన మూల సూత్రములుగా నాలుగు సత్యములు ఇచట అగపడుచున్నవి.


ఎ) తాను సర్వ జ్ఞానియైనందున, ప్రతి మానవుడు తన జీవితములో చేసిన ప్రతి చర్య వివరము ఆయన యొద్ద ఉన్నది.

బి) దేవుడనుగ్రహించిన వాక్యము అంత్య దినమున మానవునికి తీర్పు తీర్చును. యోహాను 12:48.

సి) భూమి మీద తాను జీవించిన కాలముతో ప్రతి వ్యక్తి చేసిన క్రియల మీద తీర్పు ఆధారపడియుండును. హెబ్రీ 4:12-13. 1కొరిం 4:43-5.

(డి) "జీవగ్రంథము" అను వేరొక గ్రంథము దేవుని దగ్గర ఉన్నదని "గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథము" అని కూడా అది పిలువబడుచున్నది. ప్రకటన 3:5; 13:8; 17:8, 21:27; లూకా 10:20. గనుక మనుష్యులలో నుండి, కృప ద్వారా క్రీస్తునందలి జీవమును పొందిన, మరియు ఆయన క్రీస్తుకు అనుగ్రహించిన వారందరి పేర్ల జాబితా దేవుని దగ్గర ఉండును. మలాకి 3:17; యోహాను 17:2-3.

*(మిగతా వచ్చే సంచికలో)*



# దేవుని మందసము

శ్రీమతి. లిల్లీ భాస్కర్, విశాఖ

పరిశుద్ధుడైన దేవుడు మానవులతో సహజీవనము చేసేందుకు ఉన్న ఒకే ఒక ఆటంకము పాపము. దేవుడు పవిత్ర ధర్మశాస్త్రమిచ్చినప్పుడు దాన్ని మీరతారని తెల్సి తన ప్రేమతో ఆ పాపాన్ని తుడిచి వేయుటకు ముందుగానే ప్రాయశ్చిత్త మార్గాన్ని సిద్ధపర్చాడు. అదే యేసు ఏర్పరచిన బల్యర్పణ మార్గము.

"అప్పుడు – పుస్తకపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము నేను వచ్చియున్నాను. నా దేవా నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము. నీ ధర్మశాస్త్రము నా ఆంతర్యములో ఉన్నదని" (కీర్తన 40:7,8) రాజైన దావీదు ద్వారా మాట్లాడిన యేసయ్య మాటలను అపో. పౌలు హెబ్రీ 10:7–9 సంఘానికి తెలియ చేసెను. ఇది ప్రజలందరి విషయములోను నిజంకావాలి. దావీదు విషయములో అనేక సార్లు నెరవేరినది. యేసయ్య విషయములో శాశ్వతముగా నెరవేరినది. ఎందుకంటే యేసు ప్రభువునకున్న వినయము విధేయతే దానికి కారణము.

దేవునికి జంతుబలులవసరము లేదు. వాటికంటె శ్రేష్టమైన బలి ఆయనకు కావాలి. అందుకే "దేవా నీ చిత్తము నెరవేర్చుటకే" అంటే మానవుల పాపాల కోసము బలి అగుటకు మాత్రమే వచ్చియున్నానని చెప్పి ప్రాణాలర్పించుట ద్వారా యేసను ఆ మార్గాన్ని ఏర్పరచినట్లు చూస్తున్నాము. (హెబ్రి 10:19).

"వారు తుమ్మకర్రతో ఒక మందసము చేయవలెను. దాని పొడుగు రెండు మూరలున్నర, దాని వెడల్పు మూరెడున్నర, దాని ఎత్తు మూరెడున్నర (నిర్గమ 25:10) ఈ మందసము దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులతో చేసికొన్న నిబంధనకు సూచనగా ఉంది. "ఈ మందసములో దేవుడిచ్చిన పది ఆజ్ఞల పలకలు, మన్నాగల బంగారు పాత్ర, చిగురించిన అహరోను కర్ర బద్రపరచబడెను." (హెబ్రి 9:4) గనుక ఈ మందసము యేసుక్రీస్తునకు సాదృష్యముగా నిలిచెను. ఎలాగంటే

**1. దేవుడిచ్చిన పది ఆజ్ఞల పలకలు :-**

ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల ప్రవచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదనెను." (మత్తయి 5:17)

**2. మన్నాగల బంగారు పాత్ర :-**

"పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారము నేనే. నేనిచ్చు ఆహారము లోకమునకు జీవము కొరకైన నా శరీరమే." (యోహాను 6:51) అని చెప్పిన ఆ యేసయ్యే మన్నాగల బంగారు పాత్రకు చిహ్నముగా చూపబడెను.



**3. చిగురించిన అహరోను కర్ర :-**

ఆకాశముగుండా వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకున్నాడని మన బలహీనతల యందు మనతో సహానుభవము లేని వాడు కాడని మనవలె శోధించబడినను పాపము లేనివాడుగా ఉన్నాడని (హెబ్రి 4:15) చిగురించిన అహరోను కర్ర దాచబడిన ఈ మందసము తుమ్మకర్రతో చేయబడినట్లు జీవగ్రంధమందు వ్రాయబడెను. లోకములో ఎన్నెన్నో మహా వృక్షములుండగా తుమ్మ చెట్టునే ఎందుకు ఉపయోగించాడో ఒకసారి ధ్యానిద్దాము.

దీనికి మూడు ముఖ్య కారణాలు :-

1. ఎడబాటు (Separation)
2. సిద్ధపాటు (Preparation)
3. సమర్పణ (Dedication)

**1. ఎడబాటు :-**

లోకములో ఏ ఒక్కరూ తుమ్మచెట్టును ప్రేమతో, ఆశతో, యింటి ప్రాంగణములో పెంచరు.ఎవరూ దగ్గరకు వెళ్ళరు. ఆప్యాయతతో చెట్టుపై చేయికూడ వేయరు కనీసము ఆ చెట్టు క్రింద కూడ కూర్చోరు. ఆ తుమ్మచెట్టు ఊరి వెలుపల పొలము గట్టుపైన, ఒంటరిగా మొలుస్తుంది.తుమ్మచెట్టు మానవ పాపస్వభావాన్ని చూపిస్తుంది. ఇటువంటి దూరమైపోయిన మనలను దేవునియొద్దకు తెచ్చుటకు యేసు పరలోకాన్ని విడిచాడు.

**2. సిద్ధపాటు :-**

తుమ్మచెట్టును గొడ్డలితో నరికి, రంపముతో కోసి, ఉలితో చెక్కి, చిత్రీపట్టి నునుపు చేసి సిద్ధపరచిన తరువాత (మందసం) పెట్టె చేయబడెను. మనలో ఉన్న ప్రతి విధమైన చెడ్డతనము చెక్కబడాలి. అప్పుడు స్తుతి వస్త్రాలతో, ఉల్లాస వస్త్రాలతో, నీతి కిరీటముతో అలంకరించబడతాము.

ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మనుష్యుని పోలికగ పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొన్నాడు.

**3. సమర్పణ :-**

ఆ విధముగా సిద్ధపడిన మనము సత్యమును, వినయముతో, కూడిన నీతిని స్థాపించుటకు మహిమా ప్రభావమును ధరించుకొన్నప్పుడు ఆయన ఆత్మతో నింపుతూ సర్వాధికారములు అనుగ్రహించును" సత్యమును గూర్చి సాక్షమిచ్చుటకే నేను పుట్టితినన్న" (యోహాను 18:38) యేసయ్య నీతిని అనుసరించి, సాధుగుణ సంపన్నుడై, అభిషేకించబడిన తరువాతే తండ్రి పరిచర్యలో పాల్గొన్నాడు.

ఎప్పుడైతే దేవుని ఆజ్ఞలు గైకొంటూ, నీతిని, సత్యాన్ని అనుసరిస్తూ ఆయన సన్నిధిలో మన హృదయాలను సమర్పించుకొంటామో అప్పుడు "ఆయన ఆత్మతో నింపి శక్తినిచ్చి, బలమైన సేవకొరకు వాడుకొనును.

ప్రియులారా ఎప్పుడైతే తుమ్మచెట్టువలె దేవుని చేతిలోసరిచేయబడుటకు సమర్పించుకొంటామో అప్పుడు యేసువలె మనమూ దేవుడు కట్టించిన మందసమును పోలి ఆయనవలె తండ్రి చిత్తము నెరవేరుస్తూ దేవుని మహిమపరచగలము.

# క్లుప్త ప్రసంగాలు

( బ్రదర్ పి. జోసఫ్ బెంజిమిన్ గారు ప్రచురించిన 'ప్రభువు రాకడ కొరకు సిద్ధపరచు వర్తమానములు' పుస్తకం నుండి సేకరించ బడినవి)

**దేవుడు సిద్ధపరచినవి!**

కీర్త. 23:5. సిద్ధపరచిన భోజనము.
యోహా. 14:1. సిద్ధపరచిన స్థలము.
మత్త. 25:34. సిద్ధపరచిన రాజ్యము.
హెబ్రీ. 11:16. సిద్ధపరచిన పట్టణము.
ప్రక. 22:12. సిద్ధపరిచిన జీతము.

**విజయవంతమైన జీవితము!**

ప్రక. 12:11. గొర్రెపిల్ల రక్తమును ద్వారా
ప్రక. 12:11తామిచ్చిన సాక్ష్యమును ద్వారా
1.యోహా. 5:4. విశ్వాసము ద్వారా
1.యోహా. 2:4. దేవుని వాక్యము ద్వారా
మత్త. 26:41. ప్రార్థన ద్వారా

**ప్రభువు రాకడ కొరకు!**

మత్త. 24:44. సిద్ధముగా ఉండాలి.
ప్రక. 16:16. రక్షణ వస్త్రాన్ని కాపాడుకోవాలి
2.పేతు. 3:11.పరిశుద్ధప్రవర్తనతో వుండాలి.
1.థెస్స. 2:6. మెలకువగావుండాలి.
మత్త. 24:42. ప్రార్థన చేస్తూవుండాలి.
ప్రక. 3:3 ఉపదేశంగ్గైకొనుచూఉండాలి.

**బుద్ధిమంతులు!**

సామె. 15:14. జ్ఞానమును వెదుకుతారు.
సామె. 19:11.దీర్ఘశాంతంకలిగివుంటారు.
దాని. 12:3. నక్షత్రాలవలె ప్రకాశిస్తారు.
దాని. 11:33. అనేకులకు బోధిస్తారు.
మత్త. 25:4. సిద్ధపడి వుంటారు.

**దేవుడు మిమ్మును కాపాడును!**

కీర్త. 31:23. విశ్వాసులను కాపాడును.
కీర్త. 97:10. తన భక్తులను కాపాడును.
కీర్త. 116:6. సాధువులను కాపాడును.
కీర్త. 145:20.తన్ను ప్రేమించువారిని
కీర్త. 5:11. తన్ను ఆశ్రయించువారిని

**విశ్వాసులు!**

హెబ్రీ. 11:39. మంచి సాక్ష్యము కలిగివుంటారు
1.యోహా5:4 లోకమును జయిస్తారు.
1.తిమోతి. 3:13. బహుధైర్యము కలిగివుంటారు.
2.కొరింధి. 1:24. నిలకడగా ఉంటారు.
గలతీ. 2:20. జీవము కల్గివుంటారు.

**గమనిక**

**స్థలాభావం వలన 'పాఠకుల సమాలోచన'లు ప్రచురించ లేక పోతున్నాము. జనవరి, ఫిబ్రవరి నెలలోని పాఠకుల సమాలోచనలో మీరింకా పాల్గొనక పోతే ఇప్పుడైనా మీరు పాల్గొన వచ్చును. వివరాలకు జనవరి, ఫిబ్రవరి సంచిక చూడండి**

**- ఎడిటర్.**

## మార్చి గళ్ళ నుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | ✠ | 2 | | | ✠ | 3 | |
| | ✠ | ✠ | ✠ | | ✠ | ✠ | 4 | | ✠ |
| | ✠ | 5 | | | ✠ | 6 | | ✠ | 7 |
| | ✠ | | ✠ | ✠ | ✠ | | ✠ | 8 | |
| ✠ | ✠ | 9 | 10 | | 11 | | | ✠ | |
| 12 | | ✠ | | ✠ | | ✠ | | ✠ | |
| 13 | | | ✠ | 20 | | ✠ | | ✠ | |
| | ✠ | | ✠ | | ✠ | 14 | | | ✠ |
| ✠ | ✠ | 21 | | 15 | | ✠ | 16 | ✠ | 17 |
| 18 | | | | | ✠ | ✠ | ✠ | 19 | |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క. లు మార్చి 20లోపు మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు:..........................................................................

చిరునామా: ............................................................................................

**అడ్డం:**

1. ఏలయనగా, మనలను దేవునియొద్దకు తెచ్చుటకు అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు - - - విషయములో చంపబడి(పేతురు)
2. యజమానుడు వాడుకొనుటకు - - - ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడిన.. పాత్రయై యుండును.
3. వెండిలోని మష్టు తీసివేసిన యెడల పుటము వేయు వాడు - - యొకటి సిద్ధపరచును.
4. యోనా - - కడుపులో మూడు రోజులున్నాడు
5. - - - భయముచేత దాసత్వమునకు లోబడిన వారిని విడిపించుటకు ఆయన కూడా రక్తమాంసములలో పాలి వాడాయెను.(హెబ్రీ)
8. అందరును తమ - - కార్యములనే చూచుకొను చున్నారు కాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు.
9. క్రీస్తుయేసులోనికి బాప్తీస్మము పొందిన - - - - - ఆయన మరణములోనికి

బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?

12. ఒక్క ఘడియలోనె పాడైపోయెనే అని చెప్పుకొనుచు, దాని - - ను చూచి భయాక్రాంతులై దూరముగా నిలుచుందురు.

13. నెహెమ్యా జనసంఖ్య వ్రాసినప్పుడు జరుబ్బాబేలు యేషువా వరుసలో ఐదవవాడు. - - -

14. బీదలను బాధించు దరిద్రుడు - - - వస్తువులను వుండనీయక కొట్టుకొనిపోవు వానతో సమానుడు.

15. లెబానోను ప్రదేశము ఫలవంతమైన పొల మగును. ఫలవంతమైన పొలము - - మని యెంచబడును. (యెషయా)

18. మీరు ఈ రొట్టెను తిని ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా - - - - -వరకు ఆయన మరణమును ప్రచురించుదురు.

19. అతడు ఇతనిని - -గోరెను గాని, జన సమూహము ఇతనిని ప్రవక్త అని యెంచి నందున వారికి భయపడెను.

**నిలువు:**

1. - - - - నైనను బలము చేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగును.

2. ఒక్క - - -చేత ఈయన పరిశుద్ధ పరచబడువారిని సదాకాల మునకు సంపూర్ణులుగా చేసియున్నాడు.

4. వారు - -ను నాకు ఆహారముగా పెట్టిరి. దప్పియైనప్పుడు చిరకను

5. ఆకాశములు దేవుని - - - ను వివరించు చున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.

6. మీరు త్వరపడి బయలుదేరరు, పారిపోవు రీతిగా వెళ్ళరు. యెహోవా మీ --- నడుచును.

7. - - - - - - న పగవుంచుకొనువాడు అబద్ధికుడు. కొండెము ప్రచురము చేయువాడు బుద్ధిహీనుడు.

10. ఒక్కొక్కడు సంపాదించిన ఆస్తిని తాము కూర్చు కొనిన పదార్థములను నిరవంజి చెట్లున్న- - ఆవలకు మోసుకొని పోవుదురు (యెషయా)

11. నోవహు సంతతి, హాము మనవడు, ప్రయామా కుమారులలో రెండవవాడు. - - -

12. నీ - - - యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును.

15. నా ప్రియుని స్వరము వినబడుచున్నది ఇదిగో అతడు - - చున్నాడు.

16. దిగులును వణుకును నాకు కలుగు చున్నవి.- - - - - నన్ను ముంచి వేసెను.(కీర్తన) (కిందనుండిపైకి)

17. - - పడుడి కాని పాపము చేయకుడి.

20. అలంకరించబడిన పెండ్లి కుమార్తెవలే.. దేవునియొద్దనుండి - - - - ట చూచితిని.

21. వారు కోరిన - -నకు ఆయన వారినినడిపించెను.

## ఫిబ్రవరి గనుక జవాబులు

**అడ్డం :** 1. మాదిరి 2. నాధా 3. జ్ఞానము 5. మర 6. ఉప 7. ఆయన 9.జాగ్రత్త 11.అస 13. లోపము 14. చని 15. సకల 17. అక 18. ముత్యము 23 మరుగు 24. హిమము 25. పాముల 27. కృప 28. షిమి.

**నిలువు :** 1. మాయ 4. ముఖ్య 5. మనస్సుంచక 7. ఆసక్తి 9. జాము 10. లోపల15. సత్యము 16.న్యాయము 17. అక్రమము 19.మితముగా 21. ఎగువ 22. ప్రేమతో 26. దోషి.